RNI-TELTEL/2017/72695

23 జూలై 2023

శుభ
# తెలంగాణ

ఆదివారం | మేడ్చల్
సంపుటి : 6, సంచిక :138

ఎడిటర్: ఎన్ సీ శేఖర్
వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

# దొంగ దీక్షలతో తెలంగాణ రాలే....!

## అమరవీరుల త్యాగాలతో తెలంగాణ వచ్చింది....!!

- తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి కానుకగా తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి
- తెలంగాణ రాష్ట్ర దొర కేసీఆర్ ను , సత్తుపల్లి దొర సండ్ర ను సాగనంపుతాం
- రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావటం ఏకైక లక్ష్యం
- కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కేసీఆర్ నీ దొంగ దీక్షల వలన తెలంగాణ రాష్ట్రం రాలేదని... అమరవీరుల త్యాగాల వలన తెలంగాణ సిద్ధించిందని... రాష్ట్రమిచ్చిన కాంగ్రెస్ పార్టీని సోనియా గాంధీని మరిచి కాంగ్రెస్ పార్టీ పై విమర్శ చేయటం సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సత్తుపల్లి పట్టణ పరిధిలోని స్థానిక లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో వివిధ పార్టీ ల నుంచి కాంగ్రెస్ లో చేరిక ల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ డిసిసిబి చైర్మన్ విజయబాబు, టీపీసీసీ ప్రచార కార్యదర్శి కోటూరు మానవతారాయ్, కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్న సభలో పొంగులేటి మాట్లాడుతూ.... జిల్లాలో కొందరు డబ్బు , అధికార మదంతో మాట్లాడుతున్నారని, తెలంగాణలో రాష్ట్రంలో కేసీఆర్ దొరల వ్యవహరిస్తుంటే సత్తుపల్లిలో సండ్ర దొరల వ్యవహరిస్తున్నారన్నారు. ఇద్దరు దొరలను రాబోయే 60 రోజుల్లో ఇంటికి పంపుతామని వ్యాఖ్యానించారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారం తెచ్చే దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి పేదవాడి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు, నాలుగు వేల రూపాయలు పింఛన్, రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ, నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్తుతో కూడిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలపరుస్తుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు అందరూ కలిసి మెలిసి సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం స్థానిక నాయకులు శ్రీనివాసరెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముగ్గురు వార్డు కౌన్సిలర్లతోపాటు, మాజీ వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సత్తుపల్లి




# పెట్టుబడుల పేరుతో రూ. 712 కోట్లు దోపిడీ

## 9 మంది అరెస్టు

- అధిక లాభాలంటూ టెలీగ్రామ్ యాప్ లో నిరుద్యోగులకు వల
- రూ. 712 కోట్లు కొల్లగొట్టిన చైనీయులు
- దోచుకున్న డబ్బు దుబాయ్ నుంచి చైనాకు వెళ్లింది
- చిక్కడ పల్లి బాధితుడి ఫిర్యాదుతో ముఠా గుట్టు రట్టు
- రూ. 28 లక్షలు పోగొట్టుకున్న యువకుడు
- నిందితులకు ఉగ్రవాద సంస్థలతో లింకులు
- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** చైనా కేంద్రంగా పెట్టుబడులు పేరుతో సైబర్ నేరగాళ్లు భారీ మోసానికి పాల్పడ్డారని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. శనివారం (జులై 22న) హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భారీ స్కామ్ వివరాలను ఆయన వెల్లడించారు. 'చిక్కడపల్లి కి చెందిన ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న ఈ ముఠాలోని 9 మందిని అరెస్టు చేశాం. హైదరాబాద్, లక్నో, ముంబై, అహ్మదాబాద్ కు చెందిన పలువురు ఓ ముఠాగా ఏర్పడ్డారు. ఈ ముఠా నుంచి బాధితుడికి టెలిగ్రామ్ యాప్ ద్వారా రేట్ అండ్ రివ్యూ పేరుతో పార్ట్ టైం జాబ్ ఆఫర్ వచ్చింది. తర్వాత ట్రావెలింగ్ బూస్ట్ 99. కామ్

వివరాలు 2లో..

# దేశంలోనే అధిక పింఛన్లు ఇస్తోన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** :తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు రూ. 1000 ఆసరా పెన్షన్ పెంచడం పట్ల మంత్రి హరీష్ రావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా అధిక పెన్షన్లు ఇస్తోన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని హరీష్ రావు తెలిపారు. కాగా, దివ్యాంగులకు రూ.1000 ఆసరా పెన్షన్ పెంచుతూ తెలంగాణ సర్కార్ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ప్రభుత్వం దివ్యాంగులకు నెల రూ. 3016 ఆసరా పెన్షన్ ఇస్తుండగా.. తాజాగా మరో రూ. 1000 పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇకపై దివ్యాంగులకు నెలకు రూ. 4016 పెన్షన్ ఇవ్వనున్నారు.

# ఏపీ, తెలంగాణలోని ఈ రైల్వేస్టేషన్లకు జాక్‌పాట్!


- 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' స్టేషన్ల జాబితా ప్రకటించిన కేంద్రం
- దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 64 స్టేషన్లకు చోటు
- వీటిని నిరంతరం అభివృద్ధి చేయనున్న రైల్వే శాఖ
- అత్యాధునిక సౌకర్యాలతో రూపుమార్చుకోనున్న స్టేషన్లు

వివరాలు 2లో..



# అందుకే లేఖ దాచిపెట్టమని చెప్పా

## సీబీఐకి సునీత భర్త వాంగ్మూలం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు దర్యాప్తులో కీలక అంశాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే పలువురు కీలక సాక్షులు సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలాలు బయటకు రాగా.. తాజాగా సునీత భర్త నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి

వివరాలు 2లో..

# బీజేపీతో జేడీఎస్ ఎందుకు చేయి కలిపిందో...



- అసెంబ్లీ సమావేశాలకు బీజేపీ హాజరు కాకపోవడానికి కారణం ఇదే : సిద్ధరామయ్య
- రెండు రోజులుగా అసెంబ్లీ సమావేశాలను బీజేపీ బహిష్కరించిందన్న సిద్ధరామయ్య
- జాతీయ స్థాయి ప్రముఖులు వచ్చినప్పుడు స్టేట్ గెస్ట్ గౌరవాన్ని ఇవ్వడం సాధారణమే అన్న సీఎం

వివరాలు 2లో..

# తెలంగాణలోని దివ్యాంగులకు గుడ్‌న్యూస్.. రూ.4,016కు పెరిగిన ఆసరా పెన్షన్

- శనివారం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన పలువురు మంత్రులు
- ఎన్నడూ లేనివిధంగా పెంచినట్లు హరీశ్ రావు ట్వీట్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** :దివ్యాంగులకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గుడ్ న్యూస్ చెప్పారు. ఆసరా పెన్షన్లను రూ.4,016కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పెంచిన పెన్షన్

వివరాలు 2లో..

# అమెరికాలో మనోళ్లకు బియ్యం భయం!

- భారత్ ఎగుమతి నిషేధంతో ప్రపంచమంతా కొరత
- ముప్పును ముందే పసిగట్టిన అమెరికన్ భారతీయులు
- ఆఫీసులకు సెలవు పెట్టి మరీ బియ్యం మూటల కొనుగోలు
- శుక్రవారం అమెరికా అంతటా స్టోర్ల ముందు బారెడు క్యూ
- ఒక్కరోజులోనే నిల్వలు ఖాళీ.. ఉప్పుడు బియ్యమూ ఖతం
- నిషేధంతో 15 నుంచి 50 డాలర్ల మేరకు పెరిగిన ధర
- గల్ఫ్ దేశాల్లోనూ పెరిగిపోయిన బియ్యం ధరలు

వివరాలు 2లో..



# పెట్టుబడుల పేరుతో రూ.712 కోట్లు దోపిడీ

- మొదటి పేజి తరువాయి
లో బాధితుడు రిజిస్టర్ చేసుకున్నాడు.
తొలుత ఈ వెబ్ సైట్ ద్వారా బాధితుడికి ఐదు టాస్కులు వచ్చాయి. ముందు వెయ్యి రూపాయలు ఇన్వెస్ట్ చేస్తే బాధితుడికి 866 రూపాయల ప్రాఫిట్ వచ్చింది. ప్రతిసారి బాధితుడు ఇన్వెస్ట్ చేసిన నగదు ఆన్ లైన్ వాలెట్లో డిస్ ప్లే అయ్యేది. ఈ విండోలో చూపించిన అమౌంట్ ను మాత్రం బాధితుడు విత్ డ్రా చేసుకోవడానికి వీలు లేదు. అలా మొత్తం బాధితుడు రూ. 28 లక్షల రూపాయలను పోగొట్టుకున్నాడు. బాధితుడు పోగొట్టుకున్న 28 లక్షల రూపాయలు ఆరు అకౌంట్లోకి ట్రాన్స్ఫర్ అయినట్లుగా గుర్తించాం. ప్రధానంగా రాధిక మార్కెటింగ్ పేరుతో ఉన్న అకౌంట్లోకి ముందుగా డబ్బుంతా ట్రాన్స్ఫర్ అయ్యేది ఆ తర్వాత అక్కడి నుంచి పలు బ్యాంకుల్లో ఉన్న అకౌంట్లోకి నగదును ట్రాన్స్ ఫర్ చేసేవారు. ఈ డబ్బంతా పలు మార్గాల్లో క్రిప్టో కరెన్సీ ద్వారా దుబాయ్ నుంచి చైనా వెళ్లింది. తీవ్రవాదులు ఉపయోగించే క్రిప్టో వెబ్ సైట్ కు వెళ్లినట్లు తేలింది. ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం. నగదు బదిలీ కోసం బ్యాంక్ అకౌంట్లతో పాటు కంపెనీల షెల్ అకౌంట్లు రెడీగా ఉంచుకున్నారు. రాధిక మార్కెటింగ్ ఖాతాను హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ మున్వర్ మెయింటేన్ చేస్తున్నట్టుగా గుర్తించాం. ఈ మొత్తం ఫ్రాడ్ లో చైనాకు చెందిన లు ల్యో, నాన్ యే, కెవిన్ జూన్ లు ప్రధాన నిందితులు. ఒక్కో అకౌంట్ ఓపెన్ చేసినందుకు రెండు లక్షల రూపాయలు చైనా ముఠా ఇస్తోంది. ఇలా అహ్మదాబాద్ కు చెందిన ప్రజాపతే 65 అకౌంట్లను ఓపెన్ చేయించి చైనీయులకు అప్పగించాడు. వీటి ద్వారా సుమారు 125 కోట్ల రూపాయల నగదు లావాదేవీలు జరిగాయి. ఇతర అకౌంట్ ల నుండి మరో 712 కోట్ల రూపాయల నగదు బదిలీ జరిగింది. 17 మొబైల్ ఫోన్లు రెండు ల్యాప్ టాప్ లు 22 సిమ్ కార్డులు నాలుగు డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# దొంగ దీక్షలతో తెలంగాణ రాలే....!

- మొదటి పేజి తరువాయి
నియోజక వర్గం లోని అన్ని మండలాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అదేవిధంగా సత్తుపల్లి పట్టణంలో నిర్వహించిన బైక్ ర్యాలీ కి విశేష స్పందన లభించింది. తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ గా నియమితులై సత్తుపల్లి కి తొలిసారిగా పొంగులేటి విచ్చేసిన సందర్భంగా ఈ ర్యాలీ ని నిర్వహించారు. అదేవిధంగా నూతనంగా సత్తుపల్లి పట్టణం లో ఏర్పాటు చేసిన క్యాంప్ కార్యాలయన్ని పొంగులేటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి,18 వార్డ్ కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, మందపాటి పద్మా జ్యోతి, రవీందర్ రెడ్డి, మందపాటి ముత్తారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడతనేని అప్పారావు, కాపా సుధాకర్, అడపా చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షులు సాల్మన్ రాజ్, అప్పారావు, శివ వేణు, పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# అమెరికాలో మనోళ్లకు బియ్యం భయం!

హైదరాబాద్, : తెలుగువాడి బలహీనత వరి అన్నం. చాలామందికి బయట ఏం తిని వచ్చినా ఒక ముద్ద అన్నం తినకపోతే భోజనం పూర్తయినట్లు కాదు. ఇంట్లో మూలన ఒకటి రెండు బియ్యం మూటలు ఉంటే కానీ మనసుకు స్థిమితంగా ఉండదు. అమెరికాకు వెళ్లినా, అంతరిక్షానికి వెళ్లినా ఈ బుద్ధి మారేది కాదు. నిన్నటిదాకా వడ్లు కొనేది లేదంటూ తెలంగాణ రైతులను ఏడిపించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా సాధారణ బియ్యం ఎగుమతులపై నిషేధం విధించి అమెరికన్ తెలుగువారి పొట్ట కొట్టింది. ఇప్పటిదాకా 20 శాతం అదనపు సుంకంతో బియ్యం ఎగుమతులను అనుమతిస్తూ వచ్చింది. ఎన్నికల సంవత్సరం దేశీయంగా ధరలు పెరుగుతున్నాయని ఆందోళన చెంది గురువారం నుంచి పూర్తి నిషేధం విధించింది. బియ్యం తప్ప వేరే అలవాటు లేని అమెరికాలోని దాదాపు 15 లక్షల మంది దక్షిణ భారతీయులు తిండి సంక్షోభంలో పడ్డారు. ప్రస్తుతం ఉన్న నిల్వలు అయిపోతే బిర్యానీ కోసం వాడే బాస్మతి బియ్యం కానీ, కేరళలో కొందరు ప్రజలు వండుకొనే ఉప్పుడు బియ్యం కానీ తినాలి. వాటి ఎగుమతిపై ఎలాంటి నిషేధం లేదు.చివరి ఆప్షన్‌గా ఆగ్నేయాసియా దేశాల నుంచి దిగుమతి చేసుకొనే నాసిరకం బియ్యం కొనుక్కోవాలి. నిజానికి ప్రపంచంలో ఎగుమతి అయ్యే బియ్యంలో 40 శాతం భారతదేశం నుంచే వస్తుంది. భారతదేశం ఎగుమతిపై నిషేధం పెట్టడంతో ఇతర దేశాల బియ్యం ఏమూలకూ సరిపోని పరిస్థితి ఏర్పడింది. అందునా, అమెరికన్ భారతీయులు ఎక్కువగా ఇష్టపడే సోనా మసూరీ రకం బియ్యం భారతదేశంలో మాత్రమే పండుతుంది. ఇతర దేశాల్లో దొరకదు. భారత ప్రభుత్వం గురువారం బియ్యం ఎగుమతులపై నిషేధం విధించిన వెంటనే అమెరికాలోని భారతీయులు రానున్న సంక్షోభాన్ని గుర్తించారు. ఆఫీసులకు సెలవు పెట్టి మరీ గ్రాసరీ స్టోర్లలో క్యూ కట్టారు. 9 కిలోల బియ్యం సంచులు ఎన్ని దొరికితే అన్ని కొని కార్లలో వేసుకొని ఇళ్లకు తీసుకెళ్లి పోయారు. శుక్రవారం అమెరికా అంతటా ఎక్కడ చూసినా స్టోర్ల బయట భారతీయుల క్యూలే కనిపించాయి. స్టోర్లలో ఒక్క పూటలోనే సాధారణ బియ్యం అయిపోవడంతో ఆలస్యంగా వచ్చిన వాళ్లు ఎగుమతి నిషేధం లేని బాస్మతి, ఉప్పుడు బియ్యం బస్తాలను కూడా కరువు వచ్చినట్లు కొనుక్కుపోయారు. కార్ల నిండా బియ్యం బస్తాలే. ఒక్కరోజులో ఫుడ్ లయన్, కోస్ట్ కో లాంటి స్టోర్లలో బియ్యం మూటలన్నీ ఖాళీ అయిపోయాయి. సాధారణంగా 9 కిలోల బియ్యం బ్యాగ్ 15 డాలర్లకు కొనేవాళ్లు.
ఇప్పుడు దాని ధర ఏకంగా 50 డాలర్లకు ఎగబాకింది. కొందామన్నా స్టాక్ లేదు. కొన్నిచోట్ల వియత్నాం, మెక్సికోల నుంచి దిగుమతి చేసుకున్న మేకుల్లాంటి బియ్యం అమ్ముతున్నా భారతీయులు కొనడం లేదు. నిషేధం ఎత్తేసే వరకు భవిష్యత్తులో అవే తినక తప్పదని భావిస్తున్నారు. సోనా మసూరీ బియ్యం కన్నా బాస్మతి బియ్యానికి గ్లైసిమిన్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది కాబట్టి షుగర్ సమస్య ఉన్న వాళ్లకు ఉత్తమమని, భారత్ నుంచి ఎగుమతుల నిషేధం ఎత్తేసే వరకు ఆరోగ్యం పేరుతో బాస్మతి రైస్ తిందామని ఎన్నారైల వాట్సాప్ గ్రూపుల్లో మెసేజ్‌లు చక్కర్లు కొడుతున్నాయి. సాధారణంగా దశాబ్దాలుగా యూఎస‌లో ఉంటున్న భారతీయ అమెరికన్లు మూడు నెలలకు సరిపడా బియ్యం నిల్వలు ఇంట్లో ఉంచుకుంటారు. కొత్తగా వచ్చిన వారికి ఈ అలవాటు లేకపోవడం వల్ల తాజా పరిణామాలతో భయపడిపోయి బియ్యం కోసం పరుగులు తీశారు. ముఖ్యంగా వినాయక చవితి మొదలు కార్తీక పౌర్ణమి వరకు వరసగా 3-4 నెలలు పండగ సీజన్ ఉండటంతో తెలుగు కుటుంబాలు బియ్యం కొరత గురించి ప్యానిక్ అయ్యాయి. ఒక్కొక్కళ్లు కనీసం పది నుంచి పదిహేను బ్యాగులు కొనుక్కున్నారు. డాలస్ లాంటి ప్రాంతాల్లో ఇల్లు కొంటే 15 బ్యాగుల బియ్యం ఉచితం లాంటి ప్రకటనలు భారతీయ బిల్డర్లు విడుదల చేశారు. దక్షిణ భారత ప్రజలు చెప్పుకోదగ్గ స్థాయిలో ఉండే కెనడా, ఆస్ట్రేలియా, బ్రిటన్ దేశాల్లో కూడా ఇదే పరిస్థితి. భారతదేశం నుంచి ఏటా అమెరికా, కెనడాలకు కలిపి 64 వేల టన్నుల బియ్యం ఎగుమతి అవుతుంది. యూరప్ దేశాలకు 73 వేల టన్నులు వెళుతుంది. అత్యధికంగా గల్ఫ్ దేశాలకు 7 లక్షల టన్నులు వెళుతుంది. అంటే, ఎగుమతుల నిషేధం వల్ల అత్యధికంగా ప్రభావితం అయ్యేది గల్ఫ్ దేశాలన్న మాట. భారత్ నుంచి బియ్యం ఎగుమతుల్లో 25 శాతం సోనా మసూరీ బియ్యమే. అంతర్జాతీయంగా భారత బియ్యం కొనుగోళ్లు ఏడాదిలో 35 శాతం పెరిగాయి. పైగా ఈ ఏడాది భారీ వర్షాలతో వరి ధాన్యం ఉత్పత్తి 20 శాతం తగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో బియ్యం ?ధరలు ఒకేసారి మూడు శాతం పెరిగాయి. గత ఏడాది జూలైతో పోలిస్తే ధర ఏకంగా 11.5 శాతం పెరిగింది. ఎన్నికల ముందు బియ్యం రేట్లు పెరగడంతో కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని ఎగుమతులపై నిషేధం విధించింది. భారత్ తర్వాత అత్యధికంగా బియ్యం ఎగుమతి చేసే వియత్నాం, థాయ్‌లాండ్‌ల బియ్యం ధరలు కూడా భారీగా పెరిగాయి. పైగా రష్యా నల్ల సముద్రంలో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఆహారధాన్యాల నౌకల రాకపోకలకు ఇచ్చిన వెసులుబాటును వారం క్రితమే ఉపసంహరించుకుంది. ఉక్రెయిన్ యుద్ధంపై పట్టుబిగించే కార్యక్రమంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. దాని ప్రభావంతో ప్రపంచ వ్యాప్తంగా బియ్యంతో పాటు ఇతర ఆహార ధాన్యాల ధరలు కూడా పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. అమెరికా, చైనాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిపోవడంతో ఈ ఏడాది అక్కడ పంట దిగుబడులు భారీగా తగ్గిపోతాయని అంచనా వేస్తున్నారు. వరి ఎక్కువగా పండించే థాయ్‌లాండ్ కూడా కరవు పరిస్థితుల్లో నీటిని పొదుపు చేయడానికి వరి ఏడాదికి ఒక పంటే వేయాలని ఆదేశించింది.

# ఇప్పుడు బెంగాల్‌లో.. ఇద్దరు మహిళలను చావబాది.. అర్ధనగ్నంగా ఊరేగింపు

### పశ్చిమ బెంగాల్‌లోని మల్దా జిల్లాలో ఘటన
### దొంగతనం చేస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన మహిళలు
### పట్టుకుని చితక్కొట్టిన మహిళా వ్యాపారులు
### వీడియో వైరల్ అయ్యాకే తమకు తెలిసిందన్న పోలీసులు



మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనపై దేశవ్యాప్తంగా పెల్లుబికిన ఆగ్రహావేశాలు చల్లారకముందే పశ్చిమ బెంగాల్‌లోనూ అలాంటి ఘటనే జరిగింది. ఇద్దరు మహిళలను చావబాది అర్ధనగ్నంగా ఊరేగించారు. మల్దాలోని పకౌహట్‌లో జరిగిన ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం మూడు నాలుగు రోజుల క్రితం ఈ ఘటన జరిగింది. దొంగతనానికి పాల్పడ్డారన్న అనుమానంతో ఇద్దరు మహిళలను పట్టుకున్న స్థానికులు వారిని ఈడ్చిపడేసి దాడిచేశారు. వారిలో ఎక్కువమంది మహిళలే కావడం గమనార్హం. ఈ ఘటనకు సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. వీడియో వెలుగులోకి వచ్చిన తర్వాతే విషయం గురించి తెలిసిందన్నారు. బాధిత మహిళలు ఇద్దరూ దొంగతనం చేస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా దొరికినట్టు తమ దర్యాప్తులో తేలిందన్నారు. దొరికిన మహిళలపై స్థానిక మహిళా వ్యాపారులు దాడిచేసినట్టు తెలిపారు. ఆ తర్వాత బాధిత మహిళలు అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లిపోయినట్టు పేర్కొన్నారు. దొంగతనంపై వ్యాపారులు ఎలాంటి ఫిర్యాదు చేయలేదన్నారు. దర్యాప్తు అనంతరం నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# అవిశ్వాస తీర్మానం నుంచి గట్టెక్కిన చత్తీస్ గఢ్ కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ఇచ్చిన బీజేపీ
### తీర్మానంపై 13 గంటల పాటు జరిగిన చర్చ
### అర్ధరాత్రి ఒంటి గంటకు వాయిస్ ఓటింగ్ చేపట్టిన స్పీకర్




ఛత్తీస్ గఢ్ లోని కాంగ్రెస్ ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం నుంచి గట్టెక్కింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల చివరి రోజున కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ అవిశ్వాస తీర్మానాన్ని ఇచ్చింది. ఈ తీర్మానంపై అసెంబ్లీలో 13 గంటల పాటు సుదీర్ఘ చర్చ జరిగింది. అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటి గంటకు వాయిస్ ఓటింగ్ చేపట్టారు. వాయిస్ ఓటింగ్ లో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్టు స్పీకర్ ప్రకటించారు. 90 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఛత్తీస్ గఢ్ అసెంబ్లీలో కాంగ్రెస్ కు 71 మంది సభ్యులు ఉన్నారు. బీజేపీకి 13 మంది శాసనసభ్యులు ఉన్నారు. నిన్న మధ్యాహ్నం నుంచి అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదంటూ బీజేపీ అవిశ్వాస తీర్మానాన్ని ఇచ్చింది. 109 పాయింట్లతో కూడిన ఛార్జ్ షీట్ ను సభలో ప్రవేశపెట్టింది. మరోవైపు బీజేపీ ఛార్జ్ షీట్ లో ఉన్న అంశాలు నిరాధారమైనవని ముఖ్యమంత్రి భూపేశ్ భగేల్ అన్నారు. సభలో ఛార్జ్ షీట్ ను తీసుకురావడం ద్వారా... తమ ప్రభుత్వం సాధించిన విషయాలను సభలో చెప్పుకునే అవకాశాన్ని బీజేపీ కల్పించిందని అన్నారు.

# బీజేపీతో జేడీఎస్ ఎందుకు చేయి కలిపిందో...

అసెంబ్లీ సమావేశాలను బీజేపీ బహిష్కరించడాన్ని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తప్పుపట్టారు. శాసనసభలో ప్రతిపక్షాలది కీలక పాత్ర అని... ప్రభుత్వం చేసే తప్పులను లేవనెత్తాల్సింది ప్రతిపక్షమేనని... దీన్ని పక్కనపెట్టి రెండు రోజులుగా అసెంబ్లీ సమావేశాలను బీజేపీ బహిష్కరించిందని విమర్శించారు. జాతీయ స్థాయి ప్రముఖులు బెంగళూరుకు వచ్చినప్పుడు స్టేట్ గెస్ట్ గా ఐఏఎస్ అధికారులను నియమించామని... ఇందులో ఏం తప్పుందని బీజేపీ వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు.
2019లో బీజేపీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ భేటీ జరిగిందని... స్టేట్ గెస్ట్ గౌరవం ఇవ్వాలని అప్పటి కేంద్ర మంత్రి అనంత్ కుమార్ కోరారని చెప్పారు. 2018లో సీఎంగా కుమారస్వామి ప్రమాణస్వీకారం చేసినప్పుడు దేశంలోని పలువురు రాజకీయ ప్రముఖులు వచ్చారని, అప్పుడు కూడా స్టేట్ గెస్ట్ సంప్రదాయాన్ని కొనసాగించారని తెలిపారు. ప్రతిపక్ష నేతలను ఎంపిక చేయడంలో బీజేపీ విఫలమయిందని... ఈ క్రమంలో వారిని తాము ప్రశ్నిస్తామనే ఒక పథకం ప్రకారం వారు సభకు గైర్హాజరయ్యారని సిద్ధరామయ్య ఎద్దేవా చేశారు. బీజేపీతో జేడీఎస్ ఎందుకు చేతులు కలిపిందో అని ఎద్దేవా చేశారు.

# ఏపీ, తెలంగాణలోని ఈ రైల్వేస్టేషన్లకు జాక్‌పాట్!

ఏపీ, తెలంగాణలోని రైల్వేస్టేషన్లు జాక్ పాట్ కొట్టేశాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్'లో స్థానం సంపాదించాయి. దేశవ్యాప్తంగా ఈ పథకం కింద 1,309 స్టేషన్లను ఎంపిక చేయగా.. ఇందులో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 64 స్టేషన్లు ఉన్నాయి. ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ పరిధిలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పలాస రైల్వే స్టేషన్లు ఉన్నాయి. సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలో అనంతపురం, ధర్మవరం జంక్షన్, గుంతకల్, గుంటూరు, హైదరాబాద్, కాచిగూడ, కాకినాడ టౌన్, నాందేడ్, నెల్లూరు, రాయచూర్, రాజమండ్రి, సికింద్రాబాద్, తిరుపతి, విజయవాడ, వరంగల్, అనకాపల్లి, భీమవరం టౌన్, కడప, జులూరు, కాజీపేట, ఏలూరు, గోదావరి, ఖమ్మం, ఒంగోలు, సామర్లకోట, తెనాలి, చీరాల, కర్నూలు టౌన్, డోన్, ఆదోని, మంత్రాలయం రోడ్, మచిలీపట్నం, మంచిర్యాల్, పాలకొల్లు, రామగుండం, తాడేపల్లిగూడెం, తాండూరు, తణుకు, తుని, యాదగిరి,
డోర్నకల్, గుడివాడ, గూడూరు, నిడదవోలు, పాకాల, పూర్ణ, రేణిగుంట, వికారాబాద్, అన్నవరం, బాసర్, భద్రాచలం రోడ్, బీదర్, నల్గొండ, శ్రీకాళహస్తి, నంద్యాల, నిజామాబాద్, నాగర్‌సోల్, పర్భణి, ఔరంగాబాద్, పర్లివైద్యనాథ్, రైల్వే స్టేషన్లు ఎంపికయ్యాయి ఈ పథకం కింద ఎంపిక చేసిన రైల్వేస్టేషన్లను నిరంతరం అభివృద్ధి చేస్తుంటారు. స్టేషన్ యాక్సెస్, సర్క్యులేటింగ్ ఏరియాలు, వెయిటింగ్ హాళ్లు, టాయిలెట్లు, లిఫ్ట్, ఎస్కలేటర్లు, పరిశుభ్రత, ఉచిత వై-ఫై లాంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ప్రతి స్టేషన్ ఉన్న ప్రాంతం, అందుబాటులో ఉన్న అవకాశాలను బట్టి అభివృద్ధి జరుగుతుంది.

# అందుకే లేఖ దాచిపెట్టమని చెప్పా

- మొదటి పేజి తరువాయి
సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలం వివరాలు వెల్లడయ్యాయి.
వైఎస్ రాజారెడ్డి హత్య తర్వాత జరిగిన హింసను దృష్టిలో పెట్టుకొని వివేకా హత్య స్థలిలో లభించిన లేఖను తాను వచ్చే వరకు దాచిపెట్టమని చెప్పానని సునీత భర్త నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి సీబీఐకి తెలిపారు. ఉదయం 6.30గంటలకు వివేకా పీఏ ఎంవీ కృష్ణారెడ్డి ఫోన్ చేసి ఘటనా స్థలిలో లేఖ ఉందని చెప్పారని రాజశేఖర్‌రెడ్డి సీబీఐకి వాంగ్మూలం ఇచ్చారు. లేఖలో ఏముందని అడగ్గా.. డ్రైవర్ ప్రసాద్ బాధ్యుడిగా ఉందని కృష్ణారెడ్డి చెప్పారన్నారు. రాజారెడ్డి హత్య సమయంలో జరిగిన పరిణామాలతో పాటు ప్రసాద్‌కు ప్రాణహానిని దృష్టిలో పెట్టుకొని.. తాను వచ్చి వ్యక్తిగతంగా పోలీసులకు ఇస్తానని చెప్పినట్టు పేర్కొన్నారు. వివేకా పేరిట ఎన్ని ఆస్తులు ఉన్నాయో తెలుసా? అని సీబీఐ అడగ్గా.. కొన్ని తెలుసని రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. హత్యకు ముందు రోజు రాత్రి కడప ఎంపీగా తాను పోటీ చేయనున్నట్టు జమ్మలమడుగులో వివేకా చెప్పినట్టు తెలిసిందని రాజశేఖర్‌రెడ్డి సీబీఐకి తెలిపారు. జమ్మలమడుగు ఎమ్మెల్యేగా పోటీ చేయకుండా అవినాష్‌కు మద్దతివ్వాలని ప్రభావతమ్మను వివేకా కోరినట్టు తెలిసిందన్నారు. హత్యకు ముందు రోజు మార్చి 13న శివశంకర్‌రెడ్డి గూగుల్ టేకవుట్ లొకేషన్‌ను సీబీఐ చూపించగా.. అది వివేకా ఇంటిదేనని నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి గుర్తించారు. సాధారణంగా శివశంకర్‌రెడ్డి తమ ఇంట్లోకి ఎప్పుడూ రాదని చెప్పారు. ఆరోజున ఎంవీ కృష్ణారెడ్డి ఫోన్ చేసి వివేకానందరెడ్డి పులివెందులకు ఎప్పుడొస్తున్నారని ఆరా తీశారని, తాము కడపలో ఉన్నామని చెప్పినట్టు నర్రెడ్డి వివరించారు. రాజశేఖర్‌రెడ్డిని సాక్షిగా పేర్కొంటూ ఆయన వాంగ్మూలాన్ని గత నెల 30న అనుబంధ ఛార్జిషీట్‌తో పాటు కోర్టుకు సీబీఐ సమర్పించింది.

## తెలంగాణలోని దివ్యాంగులకు గుడ్‌న్యూస్..

# రూ.4,016కు పెరిగిన ఆసరా పెన్షన్

- మొదటి పేజి తరువాయి
జులై నుండే అమలులోకి వస్తోంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. ఆసరా పెన్షన్ పెంపుపై మంత్రులు హరీశ్ రావు, సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకరరావు హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. 'దేశంలో మునుపెన్నడూ లేని విధంగా, వికలాంగుల పెన్షన్‌ను నెలకు రూ.4,016కి పెంచారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం 5 లక్షల మందికి పైగా వికలాంగ పెన్షన్ దారులకు ప్రయోజనం చేకూరుస్తుంది. కేసీఆర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు. అందరినీ కలుపుకొని ముందుకు సాగే ప్రగతిశీల బీఆర్ఎస్ ప్రభుత్వానికి నిదర్శనమ'ని హరీశ్ రావు ట్వీట్ చేశారు. అదే ట్వీట్ లో జీవోకు సంబంధించిన కాపీని అటాచ్ చేశారు.

# హిమాన్షు కొత్త పాట కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నా

**హైదరాబాద్** : తెలంగాణ మంత్రి కేటీఆర్ కుమారుడు హిమాన్షు మరో కొత్త సాంగ్ తో అలరించబోతున్నారు. తన కొత్త పాటను ఈ నెల 24న విడుదల చేయనున్నట్టు ట్విట్టర్ ద్వారా హిమాన్షు తెలిపాడు. ఈ పాటను మీరంతా ఆస్వాదిస్తారని ట్వీట్ చేశారు. తన కొడుకు పాట విడుదలవుతుండటంపై కేటీఆర్ ఆనందం వ్యక్తం చేశారు. హిమాన్షు పాట కోసం ఆత్రుతగా ఎదురు చూస్తున్నానని కేటీఆర్ చెప్పారు. హిమాన్షు గతంలో కూడా పాట పాడిన సంగతి తెలిసిందే. అమెరికాకు చెందిన ప్రముఖ గాయకుడు, గేయ రచయిత జాకబ్ లాసన్ పాడిన 'గోల్డెన్ అవర్' సాంగ్ ను ఆలపించాడు. అమెరికన్ యాక్సెంట్ లో ఆంగ్ల యాసను హిమాన్షు ఉచ్చరించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఇప్పుడు పాడబోయే పాట ఎలా ఉండబోతోందనే ఆసక్తి సర్వత్ర నెలకొంది.

## బిక్షం ఎత్తుకున్న జిపి కార్మికులు.




**గూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**గూడూరు మండల కేంద్రంలో మండల గ్రామపంచాయతీ సిబ్బంది అందరూ కలిసి తమ డిమాండ్లను ఇంతవరకు నెరవేర్చకపోవడంతో బిక్షం ఎత్తుకునే పరిస్థితికి దిగజారిందని మండల ఉపాధ్యక్షులు బత్తుల.వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో జిపి కార్మికులు సమ్మె 17వ రోజుకు చేరుకున్న ఇప్పటివరకు ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది లను పట్టించుకోకపోవడం వారి డిమాండ్లను నిర్వచించకపోవడం అనేది ఎంతవరకు సమంజసమని వారంటూ ఇకనైనా తెలంగాణ ప్రభుత్వం దిగివచ్చి వారూ కోరిన డిమాండ్స్ ను నెరవేర్చాలని లేకపోతే సమ్మెను ఉధృతస్థాయి తీసుకువెళ్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మైనోద్దీన్,ఐలయ్య, వెంకన్న, పాషా, సారయ్య,సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ లో శాంతి యుత వాతావరణం నెలకొల్పాలి



**శుభ తెలంగాణ :** నడిగడ్డ తాండా అంబేద్కర్ విగ్రహం వద్ద కోవ్వోత్తులతో నిరసన తెలియచేశారు మణిపూర్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అలాగే మహిళలను వివస్త్రాలు చేసి ఊరేగించిన నేరస్తులను ఉరిశిక్ష వేయాలని కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమం బస్తీ అధ్యక్షుడు తిరుపతి నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మైదాన ప్రాంత గిరిజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తుకారాం నాయక్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో గత రెండు నెలలుగా రెండు తెగల మధ్య అరాచకాలు సాగుతున్న హింస ఖండా జరుగుతున్న అక్కడ పాలించే పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు మణిపూర్లో అరాచక పరిస్థితుల నుండి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీతారాం నాయక్,మురళి నాయక్,బాలాజీ, జిత్తు నాయక్,లక్ష్మి,దసలీబాయి, రీనా బాయ్,%ూ%.లక్ష్మణ్ నాయక్, గోపి నాయక్, మోహన్ నాయక్, డి. నరసింహ, సురేష్ నాయక్, శంకర్, కృష్ణ, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

## రెయిన్‌కోట్స్ పంపిణీ

- హంసాత్ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో
- రెయిన్ కోట్స్ పంపిణీ చేసిన ఎం.డి యాకుబ్ పాషా



**జనగామ టౌన్ శుభ తెలంగాణ :**తెలంగాణలో మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు నిలువ నీడలేని పేద ప్రజలకూ మరియు పేద రిక్షా కార్మికులకు వర్షంలో తడుస్తూ ఇబ్బంది పడుతున్నారని గమనించిన జనగామ హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్ పాషా తన వంతు సహాయంగా జనగామ పట్టణ రైల్వే స్టేషన్,బస్టాండ్ ఏరియాలో నివసిస్తున్న పేద ప్రజలకు,పేద రిక్షా కార్మికులకు వర్షంలో తడవకుండా రెయిన్ కోట్లను అందించి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ యాకుబ్ పాషా మాట్లాడుతూ ఇదే తరహాలో అందరూ ముందుకు వచ్చి పేదవారిని ఆదుకోవాలని,అలాగే రాబోయే రోజులలో హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకా అద్భుతమైన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు.

## హైదరాబాద్ కుకట్పల్లిలో బిజెపి కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమైన రాష్ట్ర కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు



**శుభ తెలంగాణ : (చిలకలూరిపేట) జులై 23:**ఈరోజు హైదరాబాదులోని కూకట్పల్లి ఈనాడు కాలనీలో బిజెపి కార్యకర్తలు ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తున్న నేను నాతో పాటు కాలనీ బిజెపి పెద్దలు రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ గెలుపుకు కృషి చేయవలసిందిగా సూచన చేసినాను అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని తెలియజేశాను కాలనీ ముఖ్య నాయకులు టి సాయి బాబు గారు ఏవీఎస్ మాణిక్యరావు గారు కె.వి.కృష్ణారెడ్డి గారు కే శ్రీనివాస్ గారు మరియు ముఖులు పాల్గొన్నారు

# మణిపూర్ బిజెపి ప్రభుత్వాన్ని రద్దు చేయాలి

- సీఎం బీరెన్ సింగ్, హెూం శాఖ మంత్రి అమిత్ షాను తొలగించాలి
- మానవ హక్కులను కాపాడాలి
- మహిళలపై అత్యాచారాలు హత్యలు సిగ్గుచేటు
- పాలకుర్తిలో ప్రతిపక్షాల ఆధ్వర్యంలో
- రెండు గంటలపాటు ర్యాలీ, ప్రదర్శన, రాస్తారోకో..




**శుభ తెలంగాణ : జులై 24 పాలకుర్తి (జనగాం జిల్లా) :** మణిపూర్ రాష్ట్రంలో రెండు తెగల మధ్య గొడవలు సృష్టించి మారణ హెూమానికి కారణమైన మణిపూర్ బిజెపి ప్రభుత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో బహుజన కులాల ఐక్యవేదిక సారధ్యంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. మణిపూర్ ఘటనలపై తీవ్ర నిరసనను వ్యక్తం చేశాయి.
పాలకుర్తి రాజీవ్ చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా మీదుగా ముఖ్య కూడలిలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించి రాజీవ్ చౌరస్తాకు చేరుకొని రెండు గంటల పాటు నిరసనను తెలిపారు. చౌరస్తాలో భారీ రాస్తారోకో చేపట్టారు. దీంతో ఎక్కడికి ఎక్కడ వాహనాలు ఆగిపోయాయి. ప్రజల స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని మద్దతు పలికారు. ఈ కార్యక్రమానికి బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్మడి రాజుల సాంబయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సిపిఎం జిల్లా నాయకులు మాచర్ల సారయ్య, అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ అనంతోజు రజిత లు మాట్లాడుతూ... మణిపూర్ రాష్ట్రంలో కుకీ, మైతే తెగల మధ్య రిజర్వేషన్ల వివాదం సృష్టించి బిజెపి ప్రభుత్వం పాశావిక చర్యలకు పాల్పడిందని తీవ్రంగా విమర్శించారు. వందలాది ఇండ్లను తగలబెట్టడం, పంటలను ధ్వంసం చేయడం, మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడం, సామూహిక అత్యాచారాలు, వందల సంఖ్యలో హత్యలు జరగడం, రెండు నెలలకు పైగా వాస్తవాలు బయటికి రాకుండా ఇంటర్నెట్ను రద్దు చేయడం లాంటి ఘటనలు భారతదేశంలో ఆమానవీయమని, ఇవన్నీ ఫాసిస్టు చర్యల్లో భాగమేనని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో బిజెపి రాజకీయంగా లబ్ధి పొందడం కోసం కుల, మత, ప్రాంతీయ వివాదాలను సృష్టిస్తుందని, మానవ హక్కులను కాలరాస్తుందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఈ సందర్భంగా మండిపడ్డారు. ముఖ్యంగా మహిళల హక్కులను కాపాడాలని వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి పడమటింటి భాస్కర్, విముక్త చిరుతల కక్షి జిల్లా కార్యదర్శి బొట్టు శ్రీధర్, లిబరేషన్ జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న, ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి దేవరాయ సాయిలు, టిడిపి మండల అధ్యక్షుడు గజ్జెల్లి వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు చెరుపల్లి యాదగిరి, లిబరేషన్ మండల కార్యదర్శి జీడి సోమయ్య, భారత్ బచావో బాధ్యులు సోమయ్య, ప్రజా సంఘాల నాయకులు చక్రాల రఘు, కారుపోతుల శ్రీనివాస్, బైరు భార్గవ్, రాపర్తి కొమురయ్య, చంద్రయ్య, గాదపాక భాస్కర్, పెనుగొండ రమేష్, చెరుపెల్లి కుమార్, సోమ అశోక్ బాబు, తోటరాజు, బండిపెల్లి మణెమ్మ, మాదరాజు యాకయ్య, చిట్యాల సమ్మయ్య, మానుపాటి అశోక్, సుధాకర్, రమేష్, వివిధ సామాజిక సంఘాల నాయకులు జర్నలిస్టు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్మికులను అడ్డుకున్న పంచాయతీ కార్మికులు..



**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని పంచాయతీ సిబ్బంది సమ్మెలో ఉన్న కారణంగా మండల కేంద్రంలోని అన్ని వీధులలో పారిశుధ్యం పనులు నిలిచిపోవడంతో చెత్త పేరుకుపోయి రోడ్లమీద ప్రజలకు జనవాసాల మధ్య కాలినడకన నడిచిపోవడానికి వీలు లేకుండా ఉంది అని దోమలు వాటిపై వాలి వాటి వలన ప్రజలు రోగాల బారిన పడకుండా దాన్ని తొలగించడానికి ప్రైవేటు కార్మికుల చేత పారిశుద్ధ్య పనులు చేయించడానికి రోజువారి కూలి చెల్లించి ప్రైవేట్ కూలీల చేత గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి చేయిస్తే గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికులు అడ్డుకున్నారు ఇదేంటి అని ప్రశ్నిస్తే మాకు న్యాయం జరిగేంత వరకు నేను తగ్గేదేలే అంటూ సవాల్ విసిరారు దీంతో అక్కడికి పోలీసులు చేరుకొని వారిని ఆపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జొన్న విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి యాదగిరి, మరియు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు ప్రైవేటు కార్మికులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హస్టల్ల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి

**ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు**



**శుభ తెలంగాణ జూలై 22 తొర్రూర్ డివిజన్** సంక్షేమ హస్టల్ల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ తొర్రూర్ మండల కమిటీ ఆద్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని ఎస్.సి హస్టల్లను సందర్శించారు..ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. జిల్లా లో గల సంక్షేమ హస్టల్ల విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదు అన్నారు..సరైన భోజనం అందకపోవడం వలన విద్యార్థులు రోగాల బారిన పడుతున్నారు అని అన్నారు..జిల్లా లో సంక్షేమ హస్టల్ల పర్యవేక్షణ కరువు అయింది అన్నారు...సంక్షేమ హస్టల్ల విద్యార్థులకు సరైన సదుపాయలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు..తక్షణమే సంక్షేమ హస్టల్లలో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అని హెచ్చారించారు..ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి యం.డి అమీర్ నాయకులు మహేష్ .నవీన్ ,ప్రవీణ్ పాల్గొన్నారు

## కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే మర్యాదపూర్వకంగా కలిసిన కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్



**ఇబ్రహీంపట్నం జూలై 22 శుభ తెలంగాణ :**కర్ణాటక రాష్ట్ర,గ్రామీణాభివృద్ధి ,పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ప్రియంక్ ఖర్గే ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ,తుర్కయాంజల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కోత్తకుర్మ మంగమ్మ శివకుమార్ దంపతులు కలిసారు. కర్ణాటకలో ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఎలా సాధించిందో తెలంగాణలో కూడా విజయం సాధిస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ గురించి తెలంగాణలో జరుగుతున్న ప్రస్తుత రాజకీయాల గురించి మంత్రి కార్గే తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ కు అభినందనల వెల్లువ



**ఇబ్రహీంపట్నం, జూలై 20 శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం నూతన మున్సిపల్ కమిషనర్ గా రవీందర్ సాగర్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఇబ్రహీంపట్నం బిల్డింగ్ ప్లానర్స్ , నలగోడుగు బాల్ రాజ్ , జంగయ్య , ఎండిఅఖిల్ , చెనమోని రాఘవేందర్ , తెరటి భరత్ కూమర్, టిపిఓ దీనిష్,మున్సిపల్ సిబ్బంది కొండ్రు రాజ్ , కాపటి రాజ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువతో సత్కరించడం జరిగింది.

## దంతాలపల్లి మండలం ప్రెసిడెంట్ గా జె లింగన్న నియామకం

- ప్రతి కమిటీ సభ్యుడు సామాజిక సేవా దృక్పథంతో సామాజిక స్పృహతో ముందుకు వెళ్లాలి
- అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్



**శుభ తెలంగాణ జూలై 22 తొర్రూర్ డివిజన్ :** తొర్రూర్ డివిజన్ జులై 22 శనివారం స్థానిక మున్సిపల్ కేంద్రంలో జిల్లా మహబూబాబాద్ తొర్రూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ చేతులు మీదు గా దంతాలపల్లి మండల అధ్యక్షులుగా జె లింగరాజు నియమిస్తు ఈరోజు సర్టిఫికెట్ ఐడి కార్డు ఇచ్చి పత్రికా ప్రకటన తెలియజేసి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్ మాట్లాడుతూ, మండల స్థాయిలో గ్రామస్థాయిలో హ్యూమన్ రైట్స్ సేవలను విస్తరింప చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబర్ దేశగాని అశోక్ గౌడ్, మండల ప్రెసిడెంట్ కొండ్లి ఉమేష్, జిల్లా స్పెషల్ సర్వీస్ ప్రెసిడెంట్ గార వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు,

## చిన్నారులకు (కెనడా ఎన్ఆర్ఐ ) కొత్త మురళీధర్ రెడ్డి చేయూత

చిన్నారులకు ఆర్థిక సాయం అందజేత



**శుభ తెలంగాణ జూలై 22 నెల్లికుదురు మండల :**అనాధలయినా పిల్లలను సోషల్ మీడియాలో చూసి ఆర్థిక సహాయం అందించిన కెనడా ఎన్ఆర్ఐ కొత్త మురళీధర్ రెడ్డి,నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి ఆర్థిక సహాయం కొరకు సోషల్ మీడియా వేదికగా చేసినటువంటి పోస్టులు చూసి కెనడా నుండి 0,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన సింగారం గ్రామనికి చెందినకొత్త మురళీధర్ రెడ్డి ( ఎన్ఆర్ఐ కెనడా)వారు అదే గ్రామానికి చెందిన పిట్టల మణిదీప్, గత వారం రోజులు క్రితం సోషల్ మీడియాలో పెట్టిన వాట్సాప్ పోస్ట్ ని చూసి మురళీధర్ రెడ్డి,మణిదీప్ కు 10,000 రూపాయలు అందించి, ఆ డబ్బులను అనాధ పిల్లలకు అందించమని చెప్పడం జరిగింది.పిట్టల మణిదీప్, ఈరోజు శ్రీరామగిరి గ్రామానికి విచ్చేసి పిల్లల ఇంటికి వచ్చి గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పదివేల 10,000రూపాయలు పిల్లలకు అందించడం జరిగింది.ఇట్టి విషయం గురించి గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ఆర్థిక సహాయం అందించిన మురళీధర్ రెడ్డి, మరియు మణిదిప్, కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో..పంచాయతీ కార్యదర్శి పిట్టల మణిదీప్, గ్రామ ఎంపీటీసీ ఆధురి సుభాషిని కళాదర్ రాజు, స్థానిక వార్డు సభ్యులు మాదరి ప్రశాంత్, పోరండ్ల గణేష్,గడీల అంజయ్య, గ్రామస్తులు బూర్గుల మోష, పల్లె సుందర్, గజ్జి యాకంబ్రం, తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన గిరిజనేతరులు

**మేము గిరిజనులకు వ్యతిరేకం కాదు**



**టేకులపల్లి జూలై 22 శుభ తెలంగాణ :** టేకులపల్లి మండల కేంద్రంలో గిరిజ నేతర్ల ఐక్యవేదిక అన్ని కుల సంఘాలు కలిసి గిరిజ నేతర్ల సమస్యల సాధనకై ధర్మపురి వీర బ్రహ్మాచారి అధ్యక్షతన టేకులపల్లి బస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అక్కడి నుంచి భారీ ర్యాలీని తాసిల్దార్ కార్యాలయం వరకు నిర్వహించి తాసిల్దార్ వీరభద్రానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరతరాలుగా ఈ ప్రాంతంలో జీవిస్తున్న గిరిజ నేతర్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం గుడిపూడి మోహన్ రావు అధ్యక్షతన టేకులపల్లి మార్కెట్ యార్డులో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రైతుబంధు రాష్ట్ర సభ్యులు గిరిజనేతర్లుసంఘం ఇల్లందు మండల సభ్యుడు పులిగండ్ల మాధవరావు, సొసైటీ చైర్మన్లు, బిసి సంఘాల నేతలు లక్కినేని సురేందర్ రావు, కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ టేకులపల్లి మండలంలో స్వాతంత్రం రాక ముందు నుంచి ఈ ప్రాంతంలో ఎస్సీ, బీసీ, ఓసీలు గిరిజనులతో కలిసి ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా కలిసిమెలిసి ఈ ప్రాంతంలో జీవిస్తున్నాము. మా తాతలు తండ్రులు అనేక సమస్యలు ఎదుర్కొని అనేక ఇబ్బందులు పడి ప్రాంతంలో చనిపోయారని మాతరం కూడా ఈ ప్రాంతాల్లోనే జీవిస్తున్నాము. మా భవిష్యత్ తరాల వారిగా ఈ సమస్యలతో ఇబ్బంది పడకుండా ఉండాలంటే తరతరాలుగా ప్రభుత్వమే ఇస్తున్న సంక్షేమ ఫలాలు , భూ సంబంధిత సమస్యల పరిష్కారం కాక నానా ఇబ్బందులు పడుతున్నారని వారికి అధికారులు అన్యాయం చేస్తున్నారని . అధికారులు ప్రతినిధులు దృష్టి సారిస్తే ఈ సమస్య వచ్చేది కాదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ గిరిజన ఇతరులకు సంఘీభావం తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఓ బి సి రాష్ట్ర అధ్యక్షులు గిరిజన నాయకులు గిరిజన నేతర్లకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాలాది అప్పారావు, ఉప సర్పంచ్ సురేష్, నాయకులు గుడిపూడి మోహన్ రావు, ఈసాల ఆదం, లక్కినేని వెంకటేశ్వరరావు, సింగం చిన్న రాజేశ్వరరావు, కొంగల సత్యనారాయణ, ఎండి హనీఫ్, ఆ మెడ వెంకన్న, నర్సింగ్ లక్ష్మయ్య, పెరుగు సత్యనారాయణ, వేముల రామ్మూర్తి, వాడపల్లి రాములు, గుండా నరసింహారావు, అంబాల మోహన్, యాసర్లపు జానయ్య, గంగారపు మల్లయ్య, గంగాధర్, శ్రీనివాస్, దోర్నాల శ్రీనివాస్, గాడి పల్లి రాములు, ఎస్పీ ప్రసాద్, గుర్రం శంకర్, కనతాల వసంతరావు, గంగారపు కోటేశ్వరరావు, జాల మురళి, ఆకుల అర్జున్, నారం దాస్ కోటయ్య, కలత్తూరి కంద స్వామి, వీరన్న, వెంకట రామారావు, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీలో పనిచేయని వీధి దీపాలు



**ఇబ్రహీంపట్నం జూలై 22 శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 23 వ వార్డులో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది.కాలనీల్లో మరమ్మతులకు గురైన దీపాలను నెలల తరబడి పట్టించుకునేవారే కరవయ్యారనీ కాలనీ వాసులు తెలిపారు.దీని ఫలితంగా స్థానికులు రాత్రి వేళల్లో అంధకారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పగటి పూట వెలుగుతూ విద్యుత్తు దుబారాతో పాటు ప్రజాధనం దుర్వినియోగమవుతున్న అధికారులు చూస్తుంటారు.కానీ పాడైపోయిన విద్యుత్ దీపాలను మరమ్మతులు చేపించడంలో కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారు.అసలే వర్షాకాలం కావడంతో రాత్రి వేళలో వాహనదారులు, పాదాచారులకు, రోడ్లంతా గుంతలో ఉండడంతో వీధి దీపాలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతాయి వెంటనే అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని మున్సిపాలిటీలోని 23వ వార్డు ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రతి ఒక్కరి సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం.

- తొర్రూరు సబ్ ఇన్స్పెక్టర్ కూచిపూడి జగదీష్.
- మర్యాదపూర్వకంగా ఎస్ఐ జగదీష్ ను కలిసిన వర్కింగ్ జర్నలిస్టులు.





**శుభ తెలంగాణ జూలై 22 తొర్రూర్ డివిజన్:**ప్రతి ఒక్కరి సహకారంతోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యపడుతుందని తొర్రూరు సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్హెచ్ఓ) కూచిపూడి జగదీశ్ అన్నారు. శనివారం తొర్రూరు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పండ్ల మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు తొర్రూరు మండల పట్టణ ప్రజల సహకారాలతో శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి సంప్రదించాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు నిర్వహించే వ్యక్తుల గురించి ఎలాంటి సమాచారం తెలిసిన ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరిస్తూ సమాచారం పోలీసులకు అందజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని ఎస్సై జగదీష్ తెలిపారు. నూతన ఎస్సై జగదీష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వర్కింగ్ జర్నలిస్టులు కొమ్మనబోయిన యాకయ్య, చేను రామకృష్ణ, వేర్పుల మహేష్, అంకం సురేష్, దుర్సోజు వీరాంజనేయులు, బాణాల బిక్షపతి, వేర్పుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**శుభ తెలంగాణ :** బాల్కొండ మండల కేంద్రంలోని నెహ్రూ నగర్ కాలనీలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు రోడ్డుపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగిస్తూ మురుగు కాలువలలో పేరుకుపోయిన మట్టిని శుభ్రం చేస్తూ పారిశుద్ధ్య పనులు చేపట్టారు . ఈ సందర్భంగా బాల్కొండ ఉప సర్పంచ్ షేక్. వాహబ్ కాలనీవాసులకు వర్షాకాలం సందర్భంగా పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటిలో సేకరించిన చెత్తను డ్రైనేజీలలో పరవేయకుండా చూడాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ సిబ్బంది గ్రామంలో పలు కాలనీలలో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని ఉప సర్పంచ్ షేక్ .వాహబ్ తెలిపారు.

# డోర్నకల్ నియోజకవర్గంలో భాజపా జెండా ఎగరడం ఖాయం

**బిజెపిలో చేరిన బానోత్ ప్రభాస్ నాయక్**



**నర్సింహులపేట, న శుభ తెలంగాణ** :డోర్నకల్ నియోజకవర్గ యువనాయకులు బానోత్ ప్రభాస్ నాయక్ భారతీయ జనతా పార్టీలో శనివారం కేంద్ర మంత్రి, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. హైదరాబాదు భాజపా రాష్ట్ర కార్యాలయంలో పార్టీ కండువా కప్పి భాజపాల్లోకి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆహ్వానించారు. అనంతరం కిషన్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా తో సన్మానించారు. డోర్నకల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన సుమారు 150 మంది ముఖ్య కార్యకర్తలు భాజపాలో చేరారు. అనంతరం ప్రభాస్ నాయక్ మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో భాజపా జెండా ఎగరవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎలక్షన్లలో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని, అవినీతి, గడీల, కుటుంబ పాలనను అంతం మొందించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలు బారాస పాలన నుంచి విముక్తి కావాలని కోరుతున్నారని స్పష్టం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ధర్మారావును ప్రభాస్ నాయక్, భాజపా నాయకులతో మర్యాదపూర్వకం కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు రామ చందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మార్పు కోసం మహా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ




**ఏబివిపి స్టూడెంట్ ఫర్ సేవ జిల్లా కన్వీనర్ కొత్త అఖిల్**

**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల కేంద్రంలోని దగ పద్ద తెలంగాణలో మార్పు కోసం మహా ఉద్యమం ఆగస్టు1వతేదీన బహిరంగ సభ ను విజయ వంతం చేయండి. ఏబీవీపీ స్టూడెంట్ ఫర్ సేవ జిల్లా కన్వీనర్ కొత్త అఖిల్ గౌడ్ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చింతపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం లో మార్పు కోసం మహా ఉద్యమం మాట్లాడుతూ గత 9 ఏళ్లు గా కెసిఆర్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ 5300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నాయి . నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా పేపర్ లీకేజీ లు చేసి నిరుద్యోగుల జీవితాలు ను ఆగం చేస్తున్నారు. రైతులకు ఇప్పటివరకు రుణమాఫీ చేయకుండా రైతుల జీవితాలను రోడ్డుపాలు చేసిన ఘనత ఎవరికి దక్కుతుంది అంటే కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తాను . విద్యార్థి మిత్రులారా మార్పు కోసం మహా ఉద్యమం కార్యక్రమానికి విద్యార్థులంతా రండి కదలిరండి విద్యార్థులారా. విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా ఆగస్టు 1నా 2023న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యగలరు ఈ కార్యక్రమంలో కె.శివ అధితియ ఏ.శివ చరణ్ రామకృష్ణ అనిల్ విక్రమ్ మహేష్ హరిబాబు వి. శివ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ రాష్ట్రంలోని అల్లర్లకు భాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే రాజీనామా చేయాలి



**శుభ తెలంగాణ** :మణిపూర్ సంఘటనను వ్యతిరేకిస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ..మణిపూర్ రాష్ట్రంలో జాతుల మధ్య ఘర్షణలను నిలువరించడంలో విఫలమైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు తెగల మధ్య ఘర్షణ నెలకొల్పి ఓట్ల రాజకీయం చేస్తున్నారని అన్నారు. దాదాపు మూడు నెలల నుండి మణిపూర్ రాష్ట్రంలో మైతి మరియు కూకి జాతుల మధ్యలో ఘర్షణ జరుగుతున్నదని ఆ ఘర్షణలను నిలువరించడంలో మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విఫలమైందని ఆ ఘర్షణలను రాజకీయాల కోసం బీజేపీ ఉపయోగించుకుంటున్నారు.

అదేవిధంగా ఈమధ్య కుకి తెగకు చెందిన ముగ్గురు మహిళలను బహిరంగ ప్రదేశాలలో నగ్నంగా ఊరేగించి వారిని సామూహిక అత్యాచారం చేశారని వారిపై ఇప్పటికీ ఏ చర్యలు తీసుకోలేదని అత్యాచారం చేసిన వారిపైన వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఘర్షణ వాతావరణం నిలువరించి శాంతి వాతావరణాన్ని నెలకొల్పాలని అన్నారు.

బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశంలోనే మహిళల పైన ఆదివాసీల పైన దళితులపైన మైనార్టీల పైన అనేక రూపాలుగా దాడులు చేస్తున్నారని. మతం పేరిట కులము పేరుట ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర బిజెపి ప్రభుత్వం దానికి అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ పూనుకుందని ఈ దుర్మార్గపు చర్యల పై దేశంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడు స్పందించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని అన్నారు.

మణిపూర్ రాష్ట్రం ముఖ్యమంత్రి బీరన్ సింగ్ మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే రాజీనామా చేసి కుకీజాతి ప్రజలకు క్షమాపణ చెప్పాలని అత్యాచారానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మణిపూర్ బాధిత ప్రజలకు అండగా ఏఐఎస్ఎఫ్ ఉంటుందని వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని అన్నారు.

# జోరుగా కొనసాగుతున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా

- డ్రైవింగ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోండి
- బి.ఆర్.ఎస్ యూత్ మండల అధ్యక్షుడు దేశగాని సతీష్ గౌడ్ అధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా



**శుభ తెలంగాణ :**జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ చేసుకోవాలనే నిబంధనలతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలనే ఉదేశ్యంతో , 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలన్న లక్ష్యంతోనే రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు ఈ మేళాను ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బి.ఆర్.ఎస్ యూత్ మండల అధ్యక్షుడు దేశగాని సతీష్ గౌడ్ తెలిపారు. శనివారం మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బి.ఆర్.ఎస్ యూత్ మండల అధ్యక్షుడు దేశగాని సతీష్ గౌడ్ అధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను నిర్వహించారు. యువకులు, పెద్దలు పెద్దసంఖ్యలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు. మండల వ్యాప్తంగా 900 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు అనూహ్య స్పందన వచ్చినట్టు తెలిపారు. ఇంకా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే ఇ ఈనెల 31 తారీకు వరకు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పసర్ప%శీ%చ్ డి నరేష్,మండల యూత్ నాయకులు తాళ్ల శోభన్ గౌడ్,ఏ ప్రవీణ్, గ్రామా పార్టీ అధ్యక్షుడు మేకల రమేష్, అందె యాకన్న,, నీమా,కె లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాహితీ శిఖరం దాశరథి

- తె. సా. ర సం.జిల్లా అధ్యక్షులు ఇమ్మడి రాంబాబు



**శుభ తెలంగాణ జూలై 22 తొర్రూర్ డివిజన్:**తొర్రూర్ :తెలంగాణ సాహితీ శిఖరం దాశరథి కృష్ణమాచార్యులు అని తె. సా. ర సం.జిల్లా అధ్యక్షులు ఇమ్మడి రాంబాబు అన్నారు.దాశరథి 98వ జయంతిని పురస్కరించుకొని డివిజన్ కేంద్రంలో స్థానిక విశ్రాంతి భవనం లో తెలంగాణ సామాజిక రచయితల సంఘం శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో తొర్రూరులోని కవులు రచయితలు దాశరథి పుష్ప మాల, పుష్పాలు వేసి ఘన పుష్పాంజలి సమర్పించారు. ఈ సందర్భంగా కవులు రచయితలు మాట్లాడుతూ తెలంగాణకు తెలుగు భాషకు ఆయన చేసిన సాహితి సేవలు ఆయన రచనలు నేటి తరం వారికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. అనాడే నిజం నిరంకుశత్వానికి తన కవితలను రచనలను అగ్ని దారులుగా, కురిపించాడని, ఆయన భావాలను రుద్రవీణ రాగాలుగా వినిపించాడని అన్నారు. పీడిత ప్రజల గొంతుకై తెలంగాణ నా కోటి రతనాల వీణ అని నినదించాడని అన్నారు ఆయన సాహిత్య రంగంలో కాకుండా సినీ గేయ రచయితగా, నిన్న మరుపురాని పాటలను అందించాడని,సామాజిక చైతన్యాన్ని కలిగించిన ఆ చల్లని సముద్ర గర్భం పాట ఎంతో స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ప్రాంత కవులు బుధరపు శ్రీనివాస్, కొనుగంటి కృపాకర్ రాజు, గట్టు నవీన్ కస్తూరి పులేందర్ నాళ్ళం శ్రీనివాస్, సూరం ఉపేందర్ రెడ్డి, తోపాటు, పద్మశాలి సంఘం బాధ్యులు పాల్గొన్నారు

# మార్ప్ కోసం మహా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

**ఏబివిపి స్టూడెంట్ ఫర్ సేవ జిల్లా కన్వీనర్ కొత్త అఖిల్**



**శుభ తెలంగాణ ::**చింతపల్లి మండల కేంద్రంలోని దగ పడ్డ తెలంగాణలో మార్పు కోసం మహా ఉద్యమం ఆగస్టు1వతేదీన బహిరంగ సభ ను విజయ వంతం చేయండి. ఏబీవీపీ స్టూడెంట్ ఫర్ సేవ జిల్లా కన్వీనర్ కొత్త అఖిల్ గౌడ్

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చింతపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం లో మార్పు కోసం మహా ఉద్యమం మాట్లాడుతూ గత 9 ఏళ్లు గా కెసిఆర్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ 5300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నాయి . నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా పేపర్ లీకేజీ లు చేసి నిరుద్యోగుల జీవితాలు ను ఆగం చేస్తున్నారు. రైతులకు ఇప్పటివరకు రుణమాఫీ చేయకుండా రైతుల జీవితాలను రోడ్డుపాలు చేసిన ఘనత ఎవరికి దక్కుతుంది అంటే కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తాను . విద్యార్థి మిత్రులారా మార్పు కోసం మహా ఉద్యమం కార్యక్రమానికి విద్యార్థులంతా రండి కదలిరండి విద్యార్థులారా. విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా ఆగస్టు 1నా 2023న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యగలరు ఈ కార్యక్రమంలో కె.శివ అధితియ ఏ.శివ చరణ్ రామకృష్ణ అనిల్ విక్రమ్ మహేష్ హరిబాబు వి. శివ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతి కార్మికుల సమ్మెకు బీజేపీ సంఘీభావం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య ఆధ్వర్యంలో



**జూలై 22 పెద్దవంగర మండల శుభ తెలంగాణ :** పెద్దవంగర మండల కేంద్రము లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గ్రామ పంచాయతీ కార్మికుల దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ సర్కారు గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకుండా వారితో వెట్టి చాకిరి చేయించుకుని వారి కృషి తో అనేక కేంద్ర ప్రభుత్వ అవార్డులు రివార్డులు పొంది వారిని మాత్రం కేవలం పనియంత్రాలుగానే చూస్తున్నదని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ గారు పారిశుద్ధ్య కార్మికుల పాదాలు కడిగి వారి గౌరవాన్ని ఇనుమడింప జేస్తే కేసీఆర్ మాత్రం వారిని అద:పాతాళానికి తొక్కి వేస్తున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, పాలకుర్తి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,,పెదవంగర మండలం అధ్యక్షుడు బొమ్మనబోయిన సుధాకర్,తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్,సత్తిరెడ్డి,నరసింహా చారి, కుమ్మరి కుంట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# విల్ ట్రాక్టర్ నడిపే ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు సూచనలు..

**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండల ఎస్సై విజయ్ కొండ మాట్లాడుతూ వ్యవసాయ పనుల నిమిత్తం డ్రైవరు ట్రాక్టర్ ను స్టార్ చేసేముందు ట్రాక్టర్ యొక్క అన్నీ బాగాలు సరిగా ఉన్నాయా లేదా సరి చూసుకోవలి. బ్రేకు లు సరిగా పని చేస్తున్నాయో లేదో చూసుకోవాలి



ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్ గూరించి మరియు దున్నుట గూరించి అనుభవం ఉన్న వారిని మాత్రమే డ్రైవర్ గా నియమించుకోవాలి .

ట్రాక్టర్ ను నడిపే వ్యక్తి కి ఖచ్చితంగా డ్రైవింగ్ లిసెన్స్ కలిగి ఉండాలి మరియు ట్రాక్టర్ కు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి.

ట్రాక్టర్ యొక్క ఆక్సీలేటర్ ఆటొ మాటిక్ కాకుండా మానువల్ గా ఉండేలా చూసుకోవాలి. అనగా ఎంత అవసరినికి అంతే ఆక్సీలేటర్ ఉపయోగిచావలేను.

ట్రాక్టర్ యొక్క చుట్టూ పక్కల గమనించి ఎవరు లేకుండా చూసిన తరువాత మాత్రమే ట్రాక్టర్ నడపవలెను.

ట్రాక్టర్ ను అతి వేగంగా కాకుండా నెమ్మదిగా నడపలి

ట్రాక్టర్ తో పొలం లో దున్నేటప్పుడు దానికి కావలసిన పనిముట్లు ఖచ్చితంగా అమార్చుకోవాలి అనగా కల్టి వేటర్ కానీ రోటోవేటర్ కానీ మరియు ఏదైనా ఉపయోగ పడేవి, ఎందుకనగా ట్రాక్టర్ అదూపూ తప్పిన చో వాటివలన పడిపోకుండా ఉండుట కొరకు. మీరు బురదలో పొలం దున్నుచున్నపుడు మీయొక్క ట్రాక్టర్ బురుద లో ఇరుక్కు పోయినచో దాని కేజీవిల్ మద్యలో కఱ్ఱలు పెట్టి తీయకుండా మరియొక్క ట్రాక్టర్ సహాయంతో మాత్రమే బయటకు తీయవలెను. ఎట్టి పరిస్థితిలోను ఇతర ప్రయోగాల బయటకు తీయడానికి ప్రయత్నించి ప్రమాదల బారిన పడి మీయొక్క విలువైన ప్రాణాలమీది కి తెచ్చుకోవద్దు.

ఒకవేళ కఱ్ఱలను ఉపయోగించి ట్రాక్టర్ ను బయటకు తీసిన తరువాత అట్టి కఱ్ఱలను వెంటనే మీయొక్క కేజీవిల్ నుండి తొలగించవలెను.

ఒక వేల మీ యొక్క ట్రాక్టర్ బురుద లో ఇరుక్కు పోయినచో కల్టి వేటర్ కానీ రోటోవేటర్ కానీ అటాచ్ చేసి ఉంటే దానిని మియొక్క ట్రాక్టర్ నుండి విడదీయకుండా అలానే ఉంచి బయటకు తీయడానికి ప్రయత్నిచాలి కానీ ఎట్టి పరిస్థిలోను కల్టి వేటర్ కానీ రోటోవేటర్ తొలగించరాదు. ఎందుకనగా ట్రాక్టర్ పైకి లేచిన కానీ పల్టీ కొట్టకుండా వెనూకల వాటి యొక్క సపోర్ట్ తో అపుతాయి.

పూల్ కేజీ విల్ ఉపయోగించే వారు ఒక మడి లో నుండి మరియొక్క మాడి లోకి వెళ్ళేటప్పుడు ఎక్కువ ఎత్తుగా ఉన్నచో మీ యొక్క ట్రాక్టర్ ను రివర్స్ లో మాత్రమే నడిపి ఎత్తుగా ఉన్న మడి లోని వెళ్లగలరు. ట్రాక్టర్ తో బురదలో దున్నుతున్నపుడు ఎత్తుపల్లాలు ఎక్కువగా ఉన్న ప్రదేశలలో నెమ్మది వెల్లుతు జాగ్రత్త నడపవలెను.

# పర్వతాపూర్ గ్రామంలో డబుల్ కొట్లాట

**మేడిపల్లి, జులై 22 శుభ తెలంగాణ :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి డబుల్ బెడ్ రూమ్ లో మేడిపల్లి మండలంలో అవకతవకలు జరిగాయని తమ 60 గజాల ప్లాట్లను గుంజుకుని నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ డంపింగ్ యార్లలో అప్పుడు ఉన్నటువంటి నాయకులు మీ కోసమే నిర్మిస్తున్నామని చెప్పినటువంటి డబుల్ బెడ్ రూమ్ లు ఈరోజు కొంతమంది అధికార పార్టీ నాయకులు వారి అనుచరులకి కార్యకర్తలకి అమ్ముకొని మా పొట్ట కొట్టారని పర్వతపూర్ గ్రామ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మేడిపల్లి మండలం పర్వతపురు గ్రామం ప్రభుత్వ సీలింగ్ మైనటువంటి సర్వే నెంబర్ 1 10 11 లో 2001లో గ్రామంలో ఉన్న నిరుపేదలకి 60 గజాల చొప్పున స్థలాన్ని కేటాయించారు అట్టి స్థలంలో 2014లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డబుల్ బెడ్ రూమ్లో నిర్మిస్తామని కూల్చివేసి డబుల్ బెడ్ రూమ్ లాగా నిర్మించారు ఆ సమయంలో గ్రామ వాసులు దాదాపు మూడు నెలలు ధర్నాలు దీక్షలు చేసి అప్పుడున్న మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి డబుల్ బెడ్రూంలో మీకోసమే నిర్మిస్తున్నాం నిర్మించి మీకే ఇస్తామని హామీ ఇచ్చారు కానీ నేడు డబుల్ బెడ్ రూములు లాటరీ ద్వారా తీసినమంటూ గుట్టు చప్పుడు కాకుండా కొంతమందికి డబుల్ బెడ్ రూమ్ పట్టాలు మేడిపల్లి తహసిల్దార్ అందజేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్నటువంటి పర్వతపూర్ గ్రామవాసులు తమకు రావలసినటువంటి డబుల్ బెడ్ రూమ్ లోని అధికార పార్టీ నాయకులు అమ్ముకున్నారని ఆరోపిస్తూ వారి స్థలాలలో నిర్మించినటువంటి డబుల్ బెడ్రూంలో వారికి కేటాయించాలని వారు డబుల్ బెడ్రూంలో వద్ద గత పది రోజుల నుంచి నిరసన తెలియజేస్తున్నారు ఇట్టి కార్యక్రమానికి తీన్మార్ మల్లన్న టీం కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ నగర అధ్యక్షులు తుంగతుర్తి రవి బీజేవైఎం నాయకులు బండారు పవన్ రెడ్డి పాల్గొని పూర్తి మద్దతు ప్రకటించి వారు మాట్లాడుతూ పర్వతాపూర్ గ్రామంలో 60 గజాల స్థలం కోల్పోయినటువంటి వారికే ఇండ్లు కేటాయించాలని పీర్జాది కూడా మేడిపల్లి వాసులకు అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించేయాలని ఇక్కడ నిర్మించినటువంటి ఇల్లు కేవలం పర్వతపూర్ గ్రామ వాసులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో భారీ ఉద్యమ దిశగా ఈ ఉద్యమం సాగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు సామాజిక కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రైతు బీమా, వరి సాగు, ఆయిల్ ఫామ్ పై అవగాహన.





- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
- పట్టాదారు పాసుబుక్ ఉన్నవారికి రెన్ కోట్లు.
- ఆగస్టు 5వ తారీఖు లోపు రైతు బీమా అప్లై చేసుకోవాలి.
- ఆయిల్ ఫామ్ పై రైతులు దృష్టి పెట్టాలి.
- ఉత్తమ రైతులకు సన్మానం.
- వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్.

**శుభ తెలంగాణ గూడూరు మహబూబాబాద్** గూడూరు మండలం అప్పరాజు పల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు రెయిన్ కోట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు రైతులకు రైన్ కోట్ల పంపిణీ చేసి కార్యక్రమం చాలా మంచిదని ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో ఉన్నటువంటి వివిధ పథకాలను రైతులకు వివరించడం జరిగింది. ముఖ్యంగా నూతనంగా పోడు పట్టాలు పొందిన రైతులు మరియు నూతనంగా రెవెన్యూ పట్టాలు పొందిన రైతులు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు గలవారు రైతు బీమా దరఖాస్తు ఫారం నింపి రైతుల మరియు వారి నామినీల ఆధార్ కార్డు జత చేసి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించి రైతు బీమా పథకంలో తమ పేర్లను ఎన్రోల్ చేసుకోవాలనీ తెలిపారు. ఆగస్టు 5వ తారీఖు లోపు దరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. అర్హులైన రైతులు దురదృష్టవశాత్తు ఏ కారణం చేతనైనా మరణిస్తే వారికి ఐదు లక్షల రూపాయల బీమా మొత్తం అందుతుందని తెలిపారు. ప్రస్తుతము వరి పంటలో నారు దశలో ఉన్నందున వారం రోజులకు నాటు వేస్తాం అనే దశలో ఎకరానికి సరిపడే నారుమడిలో ఒక కేజీ కార్బోఫైరాన్ 3జి గుళికలను వేసుకోవాలని దీని ద్వారా ప్రధాన పంట పొలంలో కాండం తొలిచే పురుగు సమస్య తగ్గుతుందని తెలిపారు. ఇప్పటికీ నారు పోసుకొని రైతులు ఎవరైనా ఉంటే వారు స్వల్పకాలిక రకాలను నారుమడి లేకుండా నేరుగా వెదజల్లే పద్ధతిని అవలంబించవచ్చని తెలిపారు.ఆయిల్ ఫామ్ పై రైతులు దృష్టి పెట్టాలి

తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఆయిల్ ఫామ్ పంట పండించడానికి చాలా రకాల సబ్సిడీలు అందజేస్తుందని దీనిలో భాగంగా మొక్కలకు, డ్రిప్పు సౌకర్యానికి సబ్సిడీ ఇవ్వడంతో పాటు మొదటి మూడు సంవత్సరాలు ఎకరానికి నాలుగువేల రూపాయల చొప్పున మెయింటెనెన్స్ కోసం ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. కావున రైతులు ఆయిల్ ఫాం వైపు మొగ్గు చూపాలని, ఆసక్తి ఉన్న రైతులు తమ తమ వ్యవసాయ విస్తరణ అధికారులు లేదా మండల వ్యవసాయ అధికారి గారిని సంప్రదించగలరని తెలిపారు.

**ఉత్తమ రైతులకు సన్మానం**

అపరాజుపల్లి గ్రామానికి సంబంధించిన ఐదుగురు రైతులను ఆదర్శ రైతులుగా గుర్తించి సన్మానించడం జరిగింది.వీరిలో పి వెంకట్ రెడ్డి, సిహెచ్ వెంకన్న, పాండ్యా, కె వెంకన్న మరియు రాజు ఉన్నారు.

**రైతు బీమా దరఖాస్తు తప్పనిసరి**

గూడూరు మండలంలోని ఆగబోయిన రాములు తండా గ్రామంలో సందర్శించిన మహబూబాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ లక్ష్మీ నారాయణ గారు మాట్లాడుతూ నూతనంగా పట్టా పొందిన రైతులు తప్పకుండా ఆగస్టు 5 2023 కంటే ముందు తమ తమ వ్యవసాయ విస్తరణ అధికారులకు రైతు బీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ చివరి తేదీ ముగిసిన తర్వాత రైతు బీమా పథకంలో దరఖాస్తుకు అవకాశం ఉండదు అని రైతులకు తెలియజేశారు. తమ తమ స్వగ్రామంలో నివసించకుండా ఇతర ప్రాంతాలకు వెళ్లి జీవనం సాగిస్తున్న రైతులకు ఇక్కడ ఉన్నటువంటి రైతులు ఈ యొక్క సమాచారాన్ని తెలియజేసి వారు కూడా రైతు బీమా పథకంలో నమోదు చేసుకునే లాగా తోడ్పడాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ నారాయణ, ఏఈఓ చందర్, మండల వ్యవసాయ అధికారి రాకేష్ రైతులు,లయన్స్ క్లబ్ సెక్రటరీ వాసుదేవ్ రెడ్డి, ట్రెజరర్ కాలినాద్, వెంకటేశ్వర్లు , నాగేశ్వరరావు, శ్రీదేవి, అరుంధతి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం మరిచిన మణిపూర్

**శుభ తెలంగాణ** :మణిపూర్ మానవత్వం మరిచింది మగువలను నగ్నంగా ఊరెంగిచింది దాచి ఉంచించిన జన్మ స్థానాన్ని దొచెయ్యలనీ చూస్తుంది కరుణ లేక కనికరం చూపక మానవత్వం మంటల్లోమసి ఐపోయింది తెగల మధ్య విరోధం తెగబడి పోయింది ఒకరినొకరు చంపుకొని వికటహాసం చేస్తుంది మనిషిని మనిషిగా చూడడం మానేసింది మానవ మృగాల లాగా విహరిస్తోంది



జాతుల మధ్య చిచ్చు పెట్టే విద్వేషాలు రెచ్చగొట్టి
ప్రజాసామ్యం నోట్లో మట్టి కొట్టి హింసను చెలరేగ కొట్టి
పురివిప్పు తున్న శక్తులను ఆదిలోనే అనిచి వేయాలి
రాళ్లతో కొట్టి సంపలే తేనెటీగల వలె కుట్టి కుట్టి
సంపాలే నడి రోడ్డు పై ఉరి ఖంబానికి ఉరి తీయాలి

# ఆసక్తి కలిగిన రైతులకు పండ్ల తోట పెంపకానికి ప్రోత్సాహం

**టేకులపల్లి జూలై 22 శుభ తెలంగాణ :**

టేకులపల్లి మండలంలోని 36 గ్రామ పంచాయతీలు రైతులకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలోని అర్హత కలిగిన మరియు ఆసక్తి కలిగిన రైతులకు 2023ది2024 పండ్ల తోటలు పెంపకం పథకం కింద మామిడి నిమ్మ జామ నారింజ సపోటా జీడి మామిడి పామ్ ఆయిల్ మునగా డ్రాగన్ ఫ్రూట్స్ దానిమ్మ ఆపిల్ బేర్ తోటలు పెంచుటకు అవకాశం కలదు అర్హత కలిగిన రైతుల నిబంధనలు: ఎస్సీ ఎస్టీ సన్న కారు చిన్న కారు రైతులు (5 ఎకరాలు లోపు భూమి కలిగిన వారు)

కుల ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు

బోరుబావి తో పాటు కరెంట్ సౌకర్యం కలిగిన రైతులు పట్టా దారు పాస్ పుస్తకం/ఆర్ ఓ ఎఫ్ ఆర్ పాస్ బుక్కు ( 1 బి )

ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డ్ కలిగిన రైతులు ఆధార్ కార్డుతో అనుసంధానమైన బ్యాంక్ అకౌంట్ వివరాలు ఆసక్తికర రైతులు వినియోగించుకోగలరు

# మణిపూర్లో మహిళల పై అత్యాచారాలను కండిస్తూ సీపీఐ, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం....



**కుత్బుల్లాపూర్ జూలై 22 శుభ తెలంగాణ :** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక దళితులపై, గిరిజనులపై,మహిళల పై దాడులు పెరిగాయని వాటిని అరికట్టకుండా నేరస్తులకు సన్మానం చెయ్యడం, నేరస్తులకు శిక్షలు పడవు అనే అభిప్రాయం ఏర్పడటం వల్లే హత్యలు, అత్యాచారాలు పెరిగాయని కావున మహిళలు బీజేపీని రానున్న ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఐ సీనియర్ నాయకుడు ఏసురత్నం, మహిళ సమాఖ్య కార్యదర్శి హైమావతి అన్నారు.

మహిళల పై జరిగిన దష్టికాన్ని కండిచకుండా ఇతర వర్గాల పై దాడి చేశారు కావున మహిళల పై జరిగిందని సమర్ధించుకోవడం వారి మూర?త్వానికి నిదర్శనమని ఒక మనిషిగా కాకుండా కనీసం మహిళగా కూడా చూడకపోవడం దారుణమని అన్నారు.బీజేపీకి మద్దతు ఇచ్చే మహిళలు ఆలోచించాలని కోరారు. సంఘటన జరిగిన 70 రోజుల వరకు నిందితులను అరెస్ట్ చేయకపోవడం,ఘటన వీడియో రూపంలో వచ్చి ప్రజాలనుండి తీవ్ర వ్యతిరేకత వచ్చాక అరెస్టు చెయ్యడం,అప్పటి వరకు ప్రభుత్వం, పోలీసులు చర్య తీసుకోకపోయావడం వెనుకాల ప్రభుత్వ మద్దతు ఉన్నట్లేనని అదే విదంగా బీజేపీ వచ్చినప్పటి నుండి విద్వేషం పెంచడం వల్లే నేడు మనిషిని మనిషిగా చూడకుండా మతం తో చూస్తున్నారని ప్రజల మధ్య స్నేహ భావం ఉండాలంటే బీజేపీని సాగనంపాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి దుర్గయ్య,సీపీఐ కార్యవర్గ సభ్యులుహరినాథ్, సహదేవ్ రెడ్డి,సదానంద్, కృష్ణ,రాములు,శ్రీనివాస్ మహిళ సమైక్య నాయకురాలు మహేశ్వరి,లక్ష్మీ, ఏ ఐ వై ఎఫ్ అధ్యక్షుడు సంతోష్,శాఖ కార్యదర్శి సుధాకర్, నాయకులు వెంకటేష్,నర్సయ్య,ప్రభాకర్,శేఖర్, బాబు,ఖయుమ్, ఉపేందర్, బాల సంఘం నాయకులు చిన్నారులు సహస్ర,అక్షిత, భూమి,భవ్య,కీర్తి లు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశంలో గళం విప్పిన ప్రతిపక్ష పార్టీల ఎంపీటీసీ సర్పంచ్

**ఎమ్మెల్యే ముందు పది నిమిషాల పాటు సభలో ధూంధాం కార్యక్రమం**

**అనంతరం నల్ల బ్యాడ్జీలతో నిరసన**

**నర్సింహులపేట, శుభ తెలంగాణ :** నర్సింహులపేట మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ టేకుల సుశీల అధ్యక్షతన నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నర్సింహులపేట మండల స్థానిక ఎంపీటీసీ అనురాధ పెద్ద నాగారం సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి అందరితో పాటుగానే వారు హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే సమస్యలు ఏమి లేవని అధికార పార్టీ నేతలు చెప్పడంతో మీరు మండల వ్యాప్తంగా సమస్యలు ఉన్నాయని తెలిపారు. దాంతో ఒక్కసారిగా అధికార పార్టీ ఎంపీటీసీలు సర్పంచులు ప్రతిపక్ష ఎంపీటీసీ సర్పంచ్ పై మాటలతో ఎదురు దాడికి దిగారు. మేము కూడా తగ్గేదే లేదని సాక్షాత్తు ఎమ్మెల్యే ముందు సర్పంచ్ సోమిరెడ్డి స్థానిక నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని ఐకెపి సెంటర్లలో వడ్ల కొనుగోలు తరుగు పేరుతో అనేక అవినీతి జరిగిందని దాంతోపాటు ప్రభుత్వ ఉద్యోగి అయిన సత్యనారాయణ రెడ్డి ఎంపీడీవో అధికార పార్టీ నేతల కనుసన్నంలో ఉన్నారని, ఎస్సీ ఎస్టీ బీసీ సబ్ ప్లాన్ సంబంధించిన రుణాలు కూడా ఇంతవరకు ఏమీ బయటకు చెప్పకుండా వారికి దగ్గర వారికి ఇస్తున్నారని సోమిరెడ్డి సమస్యలు లేవనెత్తారు. ఈ లోపు పెద్దనాగారం పరిధిలోని వంతడుపుల ఎంపిటిసి నాయకి సర్పంచ్ పై విరుచుకుపడ్డారు. ఈ లోపు ఇక్కడ ఎవరు ఈ సభకు అధ్యక్షత వహిస్తున్నారు ఎంపీపీ సుశీలన ఎంపీటీసీ నాయకి వ్యవహరిస్తుందని సోమిరెడ్డి అన్నారు దీంతో ఒక్కసారిగా ఆందోళన మొదలైంది..

ఎంపీటీసీ మరియు సర్పంచ్ ఇద్దరు కలిసి నల్ల బ్యాడ్జీలతో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుకుంటూ ఎమ్మెల్యే ముందు నుంచి బయటికి నడిచి వచ్చి స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు కొద్దిసేపు ఉధృతత నెలకొన్నది. దీంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా ఈ సర్వసభ్య సమావేశం ఉందని మండలంలో ఎక్కడ వేసిన సమస్యలు అక్కడే ఉన్నాయని నర్సింహులపేట మండల కేంద్రాన్ని ఎమ్మెల్యే దత్తత తీసుకున్నారని ఇంతవరకు ఏమీ చేయలేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ ఎంపీటీసీ మిగతా గ్రామాల వారిలాగానే ప్రజాప్రతినిధుల కాబట్టి గౌరవించాలని నర్సింహులపేట లోకంలో మరి మేము కూడా మా పార్టీ కూడా తిరగబడితే వేరే విధంగా ఉంటుందని ఒక్కరు కూడా మండల కేంద్రానికి రారని వారు సవాల్ చేశారు. నాయకుల మెప్పుకోసం ఇవన్నీ చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యవద్దంగా వ్యవహరించవలసిన ధోరణి కాదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిర్ర సతీష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపా తండా ఉపసర్పంచ్ రాజేందర్ నాయక్ గుండాల బిక్షం కౌసల్య దేవి పెల్లి గ్రామం కాంగ్రెస్ బాధ్యులు చల్ల మధుకర్





రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాక న్న అనిల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నేతలు అనిల్, సోమేష్ ,యాదగిరి గౌడ్, రాజు, ఉపేందర్ గౌడ్, సతీష్ శేఖర్, ఉప్పలయ్య మల్లయ్య, లింగన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇనగల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత



**శుభ తెలంగాణ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16. డివిజన్ ధర్మారం గ్రామ వాస్తవ్యులు పి ఉపేందర్ ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడం వల్ల వారికి కాలు విరగడం జరిగింది. టిపిసిసి సభ్యులు. పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి . ఇనగల వెంకటరామిరెడ్డి ఉపేందర్ ను పరామర్శించి వారికి మనోధైర్యం నింపారు. అనంతరం వారికి . ఇనగల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు

# మణిపూర్ లో మహిళలపై జరిగిన అకృత్యాలు, అమానుషమైన హేయమైన చర్య

- దోషులను కఠినంగా శిక్షించాలి
- తీవ్రంగా ఖండించిన టీఎస్ ఏ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, మోకాళ్ళ శ్రీనివాసరావు



**టేకులపల్లి జూలై 22 శుభ తెలంగాణ :** మణిపూర్ లో జరుగుతున్న హింసాత్మక ఘటన కుకీ తెగకు చెందిన ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, లైంగిక దాడికి పాల్పడడం యావత్ భారత దేశానికి చిగ్గుచేటు. ఇది భారత ప్రజాస్వామిక విలువలు పాతర వేసే విధంగా ఉన్నాయి. ఇ యొక్క మారణకాండ, మహిళలపై జరుగుతున్న అకృత్యాలు, హింసాత్మక ఘటనలు తీవ్ర విషారకరం. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

మణిపూర్ రాజధాని ఇంపాల్ కు 35 కిలో మీటర్ల దూరంలో ఉన్న నాంగ్ పోక్ సెక్మయ్ సమీపంలో మే 4న ముగ్గురు కుకీ తెగ మహిళలపై జరిగిన దాష్టీకం ఆలసంగా వెలుగులోకి వచ్చిన విషయం పై ఆ రాష్ట్ర ప్రభుత్వ భద్రత వైఫల్యంగా భావించాలి. ఆ రాష్ట్ర ప్రభుత్వం ని రద్దు చేసి, రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేస్తున్ననాం. ఆ యొక్క ఘటన కు బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలి. ఆదివాసీలపై దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఘటనలు పునరావృతం కాకుండా, దీనిపై ఆదివాసీ సమాజం, మేదావులు స్పందించాలి. న్యాయం జరిగే వరకు పోరాడాలి. పోరాటం ఉధృతం చేయాలని పిలుపునివవడం జరిగింది

# మొన్న వైసిపి కౌన్సిలర్ మౌలాలి నేడు టిడిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు పై వీధి కుక్కల దాడి...

- ప్రజా ప్రతినిధులకే రక్షణ లేదు సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుంది..
- చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధి....



**చిలకలూరిపేట జూలై 23 శుభ తెలంగాణ :**
చిలకలూరిపేట: అధ్యక్ష.. కుక్కలు వెంట పడుతున్నాయి నియంత్రణ చర్యలు తీసుకోవాలని పలు సమావేశాల్లో వైసీపీ, టిడిపి కౌన్సిలర్లు ముక్త కంఠంతో చెప్పిన ఎందుకు సదరు అధికారులు, ప్రజాప్రతినిధి మొద్దు నిద్ర నటిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైసిపి, తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు.

ఏప్రిల్ నెలలో జరిగిన పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగ శ్రీనివాసరావు. 8 వవార్డు కౌన్సిలర్ కొత్త కుమారి. 22వ వార్డు కౌన్సిలర్ కునాల ప్రమీల లు మాట్లాడుతు పట్టణంలో వార్డుల పరిధిలో గుంపులు గుంపులుగా కుక్కలు ఎక్కడ పడితే అక్కడ ఉన్నాయని వాటి వల్ల ప్రమాదాలు చిన్నపిల్లలను ద్విచక్ర వాహనదారుల పైన వెంటపడి రకుతున్నాయని ఎందుకు చర్యలు తీసుకోవటంలేదని ప్రశ్నించడం జరిగింది దీనిపై వైసిపి కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ పేటలో కుక్కలను కంట్రోల్ చేస్తారా... లేదా... అవి నా వెంట కూడా పడుతున్నాయి.... ఎందుకు కంట్రోల్ చేయలేకపోతున్నారని అడిగారు. నాలుగు నెలలైనా కుక్కలను కట్టడి చేయకుండా మున్సిపల్ చైర్మన్ రఫానీ, వైసిపి, టిడిపి కౌన్సిలర్ల మాటలు ఎందుకు మున్సిపల్ అధికారులు లెక్క చేయటం లేదు అంటూ చిలకలూరిపేట ప్రజలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు.

మొన్న వైసిపి కౌన్సిలర్ మౌలాలి బైక్ పై వస్తుండగా కుక్కలు అడ్డంగా రావడంతో బైక్ పై నుంచి పడి మౌలాలి ప్రమాదంలో గాయపడి గుంటూరులో చికిత్స పొందుతున్నాడు.

నేడు తెలుగుదేశం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ గంగా శ్రీనివాసరావు కుక్కలు వెంట పడటం తో బైక్ పైనుంచి కిందపడి గాయాల పాలయ్యారు, ప్రస్తుతం ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. గత నాలుగు నెలల నుండి అందరి కౌన్సిలర్లు ముక్తకంఠంతో కుక్కలు నియంత్రించండి అని చెప్తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

ప్రతి సంవత్సరం కుక్కలు, పందులు, కోతులకు పెడుతున్న లక్షలాది రూపాయల బడ్జెట్ ఏమయిపోతుంది? కౌన్సిలు సమావేశంలో కౌన్సిలర్లు అందరూ చెప్పిన కానీ చైర్మన్ గాని అధికారులు కానీ మొద్దు నిద్ర నటిస్తున్నారు అని కౌన్సిలర్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# మల్లంపేట్ కొత్తచెరువు కాలనీ జలమయం...

**సహాయక చర్యలు చేపడుతున్న స్థానిక కౌన్సిలర్, అధికారులు...**



**కుత్బుల్లాపూర్ జూలై 22 శుభ తెలంగాణ :**
దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మల్లంపేట్ 22వ వార్డు లో కొత్త కుంట చెరువు ఈ మధ్య కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగిన కుటుంబాలు, దాదాపు 50 నుంచి 55 ఇల్లు పూర్తిగా జలమయంగా మారాయి సహ చర్యలులో భాగంగా రెస్కు ఆపరేషన్ ప్రారంభించారు...దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ,మల్కాజ్గిరి ఆర్డీవో శ్యాంప్రసాద్, పోలీసులతో పాటు తాసిల్దార్ పద్మ ప్రియ,వీఆర్ఏలు స్థానిక కౌన్సిలర్ సంధ్య హనుమంత్ రావు, మల్లంపేట్ కొత్తచెరువు ఉధృత పెరగడంతో కాలనీ మొత్తం మునిగిపోయింది... సహాయక బృందాలతో ఎస్ హెచ్ ఓ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్సై శ్రీనివాస్, కానిస్టేబుల్ ఆఫీసర్ తో కలిసి ఇళ్లలో చిక్కుకున్న బాధితులను పడవల ద్వారా సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు... కాలనీలో ఉన్న సుమారు 55 ఇళ్లలో ఉన్న అందరిని సురక్షితంగా కాపాడారు... పక్కనే ఉన్న మల్లంపేట్ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో భోజన ఏర్పాటు బాధితులకు కల్పించారు... పోలీస్ రెవెన్యూ మున్సిపల్ సిబ్బంది పుట్టి పడవలో తరలించడం పాత్ర పోషించారు... అలాగే స్థానిక కౌన్సిలర్ సంధ్య హనుమంతరావు వరద బాధితులకు నిత్యం పొద్దున టిఫిన్ మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు దగ్గరుండి చూసుకుంటున్నారు.ప్రజలకు భయపడొద్దు అని ధైర్యం చెబుతూ నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్నారు.





# తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గం-సర్పంచి గుడ్డెపోగు రమేష్

**శుభ తెలంగాణ యర్రగొండపాలెం ఇంఛార్జి జూలై22:** తలరాతలు మారాలంటే చదువు ఒక్కటే మార్గమని మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు,సుంకేసుల సర్పంచి గుడ్డెపోగు రమేష్ అన్నారు.మండలంలోని సుంకేసుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపియూపి స్పెషల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.కృష్ణ ప్రసాద్,డి.వినోద్ శాస్త్రి ఆధ్వర్యంలో జగన్న విద్యా కనుకలో భాగంగా సెమిస్టర్ 2 పాఠ్యపుస్తకాలను సర్పంచి రమేష్ చేతుల మీదుగా పీసీ చైర్మన్,వైసీపీ నాయకులు శనివారం పంపిణీ చేశారు.




సర్పంచి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు ను ఉన్నతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని,జగనన్న విద్యా కానుక కిట్లు,జగనన్న గోరుముద్ద పాటు పలు రకాల సంక్షేమ పథకాలను విద్యార్థుల కోసం ప్రవేశపెట్టారని,ఈ పథకాలను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకొని ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో పీసీ చైర్మన్ దుగ్గి చిన్ననారారెడ్డి,వార్డు నెంబర్ మాండ్ల పెద్దగాలీం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరు ఎన్ని అవాంతరాలుసృష్టించిన ఇర్విన్ మండల ఏర్పాటు ఆగదులి .

- మండల సాధన సమితి నాయకులు. ● బొడ్డు శంకర్.



**రంగరెడ్డి జిల్లా శుభ తెలంగాణ :** ఇర్విన్ మండలం ఏర్పాటుకు ఎవరెన్ని అవతారాలు సుష్టించిన మండల ఏర్పాటు ఆగదని ఇర్విన్ మండల సాధన సమితి నాయకులు బొడ్డు శంకర్ అన్నారు.ఇర్విన్ మండలం కావాలని యువకులు,గ్రామ ప్రజలు పాదయాత్రలు,నిరాహారదీక్షలు చేయడంతో ప్రభుత్వం గుర్తించి ఇర్విన్ మండలం ఏర్పాటుకు ప్రకటన చేసిన తరుణంలో కొంత మంది నాయకులు అవాంతరాలు సృష్టించి,ప్రజలకు అవస్తవాలు చెబుతున్నారని,ఇర్విన్ మండలం ఏర్పడితే నాగర్ కర్నూల్ జిల్లాలో కలుస్తుందని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.ఇర్విన్ మండలంలోని అన్ని గ్రామాలు రంగారెడ్డి జిల్లాలోనే ఉంటాయని,ఇర్విన్ మండలం ఏర్పాటు చేసి ఆమనగల్ లో వ్యవసాయ, ఏసీపీ,ఆర్డీఓ,ఆర్టీవో కార్యాలయాలు,డిగ్రీ,పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేస్తుందని అన్నారు, ఇర్విన్ మండలం కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయని,ఇర్విన్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనే ఇప్పుడు మండల కేంద్రానికి కేటాయించిన గ్రామపంచాయతీలు అన్ని ఉన్నాయని,ఈ గ్రామపంచాయతీల వాళ్ళు బ్యాంక్ కు ఇర్విన్ కు వస్తున్నారని,మండల కేంద్రం ఏర్పాటుతో మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు వచ్చి పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. మండల కేంద్రం ఏర్పాటుతో ప్రభుత్వం నుండి ఎక్కువ నిధులు వస్తాయని,పరిసర గ్రామాలు,తాండల అభివృద్ధి చెందుతాయని,మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి రెండు లైన్ల రోడ్ ఏర్పాటు అవుతుందని అన్నారు.కొంత మంది వాళ్ళ సొంత ప్రయోజనాల కోసం కొంత మంది యువకులను,ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అలాంటి వారి మాటలని నమ్మవద్దని, అందరం కలిసి నూతనంగా ఏర్పాటు చేసే మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. మండల కేంద్రం ఏర్పాటుతో విద్య,వైద్య పరంగా మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రభుత్వం నూతన మండలం ఏర్పాటుకు ప్రకటించిన అభ్యంతరాలు, సలహాలకై ఇచ్చిన సమయం ముగిసినందున ప్రభుత్వం ఇర్విన్ మండల ఏర్పాటుకు తుది ప్రకటన చేస్తుందని బొడ్డు శంకర్ అన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**శుభ తెలంగాణ :** ఈరోజు అడ్డగూడూర్ మండలం జానకిపురం గ్రామంలో ఓర్స్ ఎల్లయ్య తండ్రి వీరయ్య గత రెండు సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు, వారి కుటుంబానికి తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ 10000/- రూపాయలు ఆర్థిక సహాయంగా అందచేశారు. ఈ యొక్క డబ్బులను గ్రామశాఖ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గొడిశాల సోమరాములు. మండల కోశాధికారి పాల బిందెల వెంకన్న అలాగే రైతు కోఆర్డినేటర్ పంజాల నరసయ్య మండల రైతు కోఆర్డినేట్ నెంబర్ మెతుకు రమేష్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అంబటి బుచ్చయ్య, ననుబోతు వెంకన్న, ధడిధ బాబు, మొర్రి అశోక్, పోలోజు జానా చారి, వడ్లకొండ సుధాకర్, ఎన్నారం బిక్షం, బోనాల అశోక్, ఎన్నారం శ్రీను, బోనాల సాయిలు, బోనాల రాములు, ననుబోతు మల్లయ్య, కిష్టయ్య, యువ నాయకుడు బోనాల శివ ముఖ్య నాయకుడు గ్రామ ప్రథమ పౌరుడు కొప్పుల మోహన్ రెడ్డి చేతుల మీదుగా 10000/- రూపాయలు అందచేశారు అని తెలిపారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com